


# విజయభాను




విశాఖపట్నం, గురువారం 20-02-2020 | VIJAYABHANU DAILY ⁎ VISAKHAPATNAM | సంపుటి : 43 సంచిక : 141 పేజీలు : 8 వెల : 1 రూపాయి

### తీవ్ర రుణభారంనుంచి

# డిస్కంలను గట్టెక్కించాలి



- జెన్, ట్రాన్స్ కో ఆర్థిక పరిస్థితులపై సీఎంకు వివరణ
- తక్కువ ధరకు అమ్మితే విద్యుత్ కొనుగోలు చేయండి
- విద్యుత్ శాఖపై సీఎం వైఎస్ జగన్ సమీక్ష

తాడేపల్లి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్యుత్ శాఖపై బుధవారం సమీక్ష నిర్వహించారు. తీవ్ర రుణభారం, బకాయిల నుంచి డిస్కంలను గట్టెక్కించే మార్గాలపై ప్రధానంగా చర్చ జరిగింది. జెన్, ట్రాన్స్ కో ఆర్థిక పరిస్థితులపై సీఎంకు అధికారులు వివరాలు అందించారు. ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీల వివరాలు ఆయనకు తెలిపారు. నాణ్యమైన విద్యుత్‌ను తక్కువ ధరకు అమ్ముతామంటూ ఎవరైనా ముందుకు వస్తే.. వారితో ఒప్పందాలు కుదుర్చుకోండని ఈ సందర్భంగా సీఎం సూచించారు. దీనివల్ల డిస్కంలపై భారం తగ్గుతుందని అన్నారు. గత ప్రభుత్వం హయాంలో మాదిరిగా అధిక ధరలకు కాకుండా రీజనబుల్ ఖరీదుకు ఎవరు అమ్మినా విద్యుత్‌ను కొనుగోలు చేయండని సీఎం వైఎస్ జగన్ స్పష్టం చేశాం. దాంతోపాటు.. 10 వేల మెగావాట్ల సౌర విద్యుత్ ప్లాంట్ ఏర్పాటుపై ద ృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. కాలక్రమంలో తరువాయి 2లో..

### విశాఖలో ఐటీ కంపెనీలకు

## అన్ని వసతులు కల్పిస్తాం

- మరిన్ని కంపెనీలు రావాలని ఆకాంక్ష
- ఐటి కంపెనీల్లో 50 వేల మందికి ఉపాధి
- స్థానిక యువతకు అవకాశాలు
- ఐటి కంపెనీల సిఇఓల సమావేశంలో మంత్రులు వెల్లడి



విశాఖపట్నం: విశాఖపట్నానికి మరిన్ని ఐటి కంపెనీలు రావాలని రాష్ట్ర పరిశ్రమలు మరియు ఐటి శాఖల మంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డి వెల్లడించారు. బుధవారం మిలీనియం టవర్స్ లో పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావుతో కలిసి ఐటి కంపెనీలకు సంబంధించిన సిఇఓలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాఖపట్నంలో ప్రస్తుతం ఉన్న ఐటీ కంపెనీలుతో పాటు మరిన్ని ఐటి కంపెనీలు పెట్టాలన్నారు. మరిన్ని కంపెనీలు పెడితే 50 వేల మంది నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు ఉంటాయన్నారు. అందుకు ఆయా శాఖలు ప్రణాళికలు తయారు చేసుకోవాలని కోరారు. ఇన్సెంటివ్స్‌ను ప్రభుత్వం విడుదల చేస్తుందని తెలిపారు.

రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఐటికి సంబంధించి అన్ని మౌలిక వసతులు కల్పించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. విద్యుత్, రహదారులు, వాటర్, రవాణా, తదితర సౌకర్యాలు అవసరమైతే తెలియజేయాలన్నారు. విశాఖపట్నంలో ఐటి అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, మరిన్ని ఐటి కంపెనీలు ఏర్పాటు చేయాలని సూచించారు. మరిన్ని ఐటి కంపెనీలు వస్తే 50 వేల మందికి ఉపాధి అవకాశాలు ఉంటాయని పేర్కొన్నారు. స్థానిక విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని తెలిపారు. కళాశాల యాజమాన్యం తో ఒక సమావేశం ఏర్పాటు చేసి ఐటికి అవసరమైన కోర్సులు చెప్పాలని ఐటి యాజమాన్యానికి ఆయన వివరించారు. స్థానిక సమస్యలపై తరువాయి 2లో..

### రాజమండ్రిలో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేయాలి

#### సీఎం జగన్‌కు ఉండవల్లి లేఖ

రాజమండ్రి: రాజమండ్రి మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్ సరికొత్త ప్రతిపాదనను తెరపైకి తీసుకువచ్చారు. రాజమండ్రిలో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేయాలని కోరుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ఆయన లేఖ రాశారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రాజమండ్రిలో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేయాలన్నది దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కోరిక అని పేర్కొన్నారు. తరువాయి 2లో..

### సీఐడీ విభాగానికి చెందిన దీపికకు ఎస్పీగా పదోన్నతి



అమరావతి: ప్రతిష్టాత్మక దిశ చట్టం పటిష్ట అమలుకై ప్రత్యేక అధికారిణిగా నియమితులైన ఐపీఎస్ దీపికకు పదోన్నతి కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. సీఐడీ విభాగానికి చెందిన దీపికకు ఎస్పీగా పదోన్నతి కల్పిస్తూ.. మంగళగిరికి బదిలీ చేసిన విషయాన్ని నోటిఫై చేసింది. ఈ ఆదేశాలు వెంటనే అమల్లోకి వస్తాయని పేర్కొంది. ఈ క్రమంలో డీజీపీ హెడ్‌క్వార్టర్స్ నుంచి విధులు నిర్వర్తించనున్నారు. కాగా దిశ చట్టం అమలులో భాగంగా ఇద్దరు ప్రత్యేక అధికారులను తరువాయి 2లో..

### చంద్రబాబు ఎన్ని యాత్రలు చేసినా వేస్ట్



అమరావతి: ఐటీ దాడుల నుంచి ప్రజల దృష్టి మరల్చేందుకే టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ప్రజాచైతన్య యాత్ర చేపట్టారని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అంబటి రాంబాబు ఆరోపించారు. తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. చంద్రబాబు యాత్రను తాము అడ్డుకుంటున్నామన్న ఆరోపణలను తోసిపుచ్చారు. ప్రజలు చైతన్యవంతులు కాబట్టే టీడీపీ తోకను కత్తిరించారని ఎద్దేవా చేశారు. మార్టూరు సభలో 108 అంబులెన్స్‌కు దారి ఇవ్వని సంస్కృతి చంద్రబాబుదని దుయ్యబట్టారు.

**రోజుకో డ్రామాతో నాటకాలా?**

తన వ్యక్తిగత మాజీ కార్యదర్శి అక్రమాల ఆరోపణలపై చంద్రబాబు ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. బాబు పీఎస్‌ను పట్టుకుంటేనే రూ. 2 వేల కోట్ల అక్రమాలు బయటపడ్డాయని అన్నారు. పెన్షన్లపై చంద్రబాబు దుష్ప్రచారం చేస్తున్నారని, పార్టీలకు అతీతంగా తమ ప్రభుత్వం పెన్షన్లు ఇస్తోందని స్పష్టం చేవారు. ఎల్లోమీడియాతో కలిసి శవ రాజకీయాలు చేస్తున్నారని, రోజుకో డ్రామాతో చంద్రబాబు నాటకాలాడుతున్నారని మండిపడ్డారు. డబ్బులు ఖర్చుపెట్టి అధికారం చేజిక్కించుకోవాలని చంద్రబాబు ఆరాటపడుతున్నారని, ఎన్నికల్లో డబ్బు ప్రవాహాన్ని తగ్గించాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆలోచిస్తున్నారని తెలిపారు. సీఎం జగన్ అవినీతిరహిత పాలన అందిస్తున్నారని, చంద్రబాబు ఎన్ని యాత్రలు చేసినా ఒరిగేది ఏమీ లేదని అంబటి రాంబాబు అన్నారు.

### ఏపీడబ్ల్యూఆర్‌డీసీకి నాబార్డ్ రూ.1931 కోట్ల రుణం

అమరావతి: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ రంగ సంస్థ ఏపీ నీటివనరుల అభివృద్ధి సంస్థ (ఏపీడబ్ల్యుఆర్‌డీసీ)కి నాబార్డు రూ.1931 కోట్ల రుణాన్ని మంజూరు చేసింది. కృష్ణా, పశ్చిమ గోదావరి జిల్లాల్లో చింతలపూడి ఎత్తిపోతల పథకం నిర్మాణం పూర్తి చేయడానికి నాబార్డు ఆంధ్రప్రదేశ్ నీటివనరుల అభివృద్ధి సంస్థ( ఏపీడబ్ల్యూఆర్‌డీసీ)కి ఈ రుణాన్ని నాబార్డ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ అసిస్టెన్స్(ఎన్‌ఐడీఏ)కింద మంజూరు చేసిందని నాబార్డు ఏపీ ప్రాంతీయ కార్యాలయం సీజీఎం ఎస్ సెల్వారాజ్ తెలిపారు. ఈ మేరకు ఆయన ఒక పత్రికా ప్రకటనను బుధవారం విడుదల చేశారు. చింతలపూడి పథకం కింద పశ్చిమ గోదావరి జిల్లాలో 15 మండలాలు, కృష్ణా జిల్లాలో 18 మండలాల్లోని 410 గ్రామాలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ పథకం ద్వారా 4.80 లక్షల ఎకరాల ఆయకట్టకి ఖరీఫ్ పంటలకి మూడు దశల్లో 53.50 టీఎంసీల సాగునీటి సౌకర్యం తరువాయి 2లో..

### రాష్ట్రాన్ని నాశనం చేస్తున్నారు

- 3 రాజధానులంటే జనం నవ్వుతున్నారు
- టీడీపీ అధినేత చంద్రబాబు

ప్రకాశం: విశాఖలో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసుకుని రాష్ట్రాన్ని నాశనం చేయాలని ప్రభుత్వం చూస్తోందని టీడీపీ అధినేత చంద్రబాబు ఆరోపించారు. ప్రజా చైతన్య యాత్రలో భాగంగా మేదరమెట్లలో చంద్రబాబు మాట్లాడారు. అన్న క్యాంటీన్లు రద్దు చేసి పేదల కడుపుకొట్టారని ధ్వజమెత్తారు. పేదవాళ్లు తిండి తినడం కూడా జగన్‌కు ఇష్టంలేదని వ్యాఖ్యానించారు. జగన్.. మూడు ముక్కలాట తరువాయి 2లో..




# అరుకు ఉత్సవంతో పర్యాటకాభివృద్ధి

- అరకు ఉత్సవాలు - 2020 పోస్టర్ విడుదల
- ఫిబ్రవరి 29 నుండి మార్చి 1వ తేదీ వరకు ఉత్సవాలు
- ప్రపంచానికి చాటి చెప్పే విధంగా ఏర్పాట్లు
- రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు



విశాఖపట్నం: అరకు ఉత్సవాలు ప్రపంచానికి చాటి చెప్పే విధంగా ఏర్పాట్లు ఉంటాయని రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు పేర్కొన్నారు. బుధవారం సర్క్యూట్ హౌస్‌లో అరకు ఉత్సవాల పోస్టర్లు ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అరకుకు పర్యాటకంగా ఎంతో ప్రాధాన్యత ఉందని చెప్పారు. ఉత్సవాలతో మరింత మంది పర్యాటకులను పెంచుకోవచ్చని పేర్కొన్నారు. ఉత్సవాలకు నోడల్ అధికారిగా జిల్లా జాయింట్ కలెక్టర్ ఎల్ శివ శంకర్ ఉంటారని పేర్కొన్నారు. ఉప కలెక్టర్, పర్యాటక అధికారులు ఉండి ఏర్పాట్లు చూస్తారన్నారు. విశాఖపట్నం శరవేగంగా అభివృద్ధి చెందుతున్న నగరమని, అరకు జిల్లాలో భాగమేనన్నారు. విశాఖలో పర్యాటక ప్రాంతాలు, అరకు పర్యాటకంగా మరింత అభివృద్ధి చెందుతాయని వివరించారు. ఏజన్సీ ప్రాంతంలో ఉన్న యువతను ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు. గిరిజన యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని చెప్పారు. ఉత్సవాల్లో ఎగ్జిబిషన్ స్టాల్స్ - 10, ఫుడ్ స్టాల్స్ - 10, డిపార్ట్ మెంటుకు సంబంధించిన స్టాల్స్ - 10 ఉంటాయన్నారు. అడ్వంచర్‌కు సంబంధించి పారా మోటరింగ్ డే ట్రిప్, ఏటీవీ బైక్ రైడ్, రాప్లింగ్, జిప్ సైక్లింగ్, జార్బింగ్, ట్రెక్కింగ్ తదితరమైన క్రీడలు ఉంటాయన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఎపి ఐటిడిఎ టీంలచే ట్రైబల్ ఫోక్ డ్యాన్స్‌లు, క్లాసికల్ డ్యాన్స్‌లు, మ్యూజికల్ కార్యక్రమం, తదితరమైనవి ఉంటాయని చెప్పారు. గ్రామీణ క్రీడలు కోకో, కబడ్డీ, ఆర్చరీ, వాలీబాల్, మహిళలకు రంగోళి పోటీలు ఉంటాయని తెలిపారు. పోటీల్లో గెలుపొందిన వారికి సర్టిఫికెట్లు, నగదు బహుమతి, మెమొంటోలు ఉంటాయని పేర్కొన్నారు. ఉత్సవాలపై మరో సారి జిల్లా కలెక్టర్‌తో సమావేశం కానున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో అరకు పార్లమెంటు సభ్యులు జి మాధవి, అరకు శాసన సభ్యులు చెట్టి ఫాల్గుణ, పాడేరు శాసన సభ్యులు భాగ్యలక్ష్మి, జిల్లా జాయింట్ కలెక్టర్ ఎల్ శివ శంకర్, పర్యాటక అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న చేదోడు ఎంపికలో ప్రత్యేక శ్రద్ధ అవసరం

- జిల్లా పరిషత్ సీఈవో నాగార్జునసాగర్
- షాపులో ఉన్న రజకులు నాయీ బ్రాహ్మణులు టైలర్ లకు మత్సరం రూ 10000/-
- లబ్ధిదారుల ఆదాయం గ్రామాలలో రూ. 10 వేలు, పట్టణాలలో రూ.12 వేలు మించరాదు
- పూర్తిస్థాయిలో వృత్తి చేస్తున్న వారు మాత్రమే అర్హులు






విశాఖపట్నం : ముఖ్యమంత్రి హామీ మేరకు జగనన్న చేదోడు పథకానికి అర్హులను ఎంపిక ప్రత్యేక శ్రద్ధతో చేయాలని జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి నాగార్జున సాగర్ వాలంటీర్లు లను ఆదేశించారు. గురువారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన జిల్లా స్థాయి రిసోర్స్ పర్సన్స్ శిక్షణా కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ షాపులు ఉన్న రజకులు నాయీ బ్రాహ్మణులు టైలర్లకు ప్రతి సంవత్సరము రూ 10 వేల చొప్పున ఐదు సంవత్సరాలు అందిస్తారని పేర్కొన్నారు. ఈ పథకాన్ని మరింత పారదర్శకతతో అమలు చేయుట ఆ అర్హత గల అందరికీ లబ్ధి చేకూర్చాలని ఇక మార్గదర్శక సూత్రాలను రూపొందించినట్లు తెలిపారు. లబ్ధిదారులు ఆయా వృత్తులనూ చేస్తూ వాటి ద్వారానే జీవనోపాధి పొందుతున్న వారై ఉండాలన్నారు. లబ్ధిదారుల వయస్సు 2020 జనవరి 1 నాటికి 21సం. నిండి 60సం. లోపు ఉండాలన్నారు. తాసిల్దార్ వారిచే జారీ చేయబడిన కుల ధృవీకరణ పత్రము ఉండాలన్నారు. అర్హత ఉన్న నిజమైన లబ్ధిదారులను విడిచి పెట్టకూడదని అదే సమయంలో అనర్హులను ఎంపిక చేయరాదని చెప్పారు.

వెనుకబడిన తరగతుల కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పెంటో జీ రావు మాట్లాడుతూ వేరొక వృత్తి చేసుకుంటూ పార్టైమ్గా కులవృత్తిని చేయువారు అనర్హులని, నాయి బ్రాహ్మణులు షాపులు నిర్వహించినట్లు అయితే షాపులో పని చేయు సిబ్బంది అనర్హులవుతారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి ఆర్. గోవిందరావు జిల్లాలోని ఎంపీడీవోలు గ్రామ పట్టణ వాలంటీర్లు సెక్రటేరియట్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులకు కనీస వేతనం రూ.21వేలు నెలకు ఇవ్వాలి

### కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



అచ్యుతాపురం : సిఐటియు మండల కమిటీ సమావేశం బుధవారం జరిగింది.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి ఆర్.రాము కేంద్రంలో బీజేపీ బడ్జెట్లో కార్మికులకు కేటాయింపులు తగ్గించి వేశారు. సామాన్యులకు భారాలు, సంపన్నులకు రాయితీలు ప్రకటించారు. గ్యాస్పై రూ.150లు బకేసారి పెంచారు. కార్మికుల జీతాలు పెంచడం లేదు. పౌరసత్వ బిల్లు పేరుతో సమస్యలను పక్కదారి పట్టిస్తున్నాయి. కార్మికులకు కనీస వేతనం రూ.21వేలు నెలకు ఇవ్వాలని, అధిక ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్య క్రమంలో కె.పావని నాయుడు, పోలినాయుడు, బి.జయ, వరలక్ష్మి, నారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## దుర్గాలమ్మ ఆలయంలో ఘనంగా దీపోత్సవం



విశాఖపట్నం : పూర్ణామార్కెట్ సమీపంలోని శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి ఆలయంలో బుధవారం సాయంత్రం దీపాలంకరణ ఘనంగా జరిగింది. ఆలయ ఈ వో కే. శిరీష జ్యోతి ని ప్రజ్వలన గావించి ఈ వేడుకలను ప్రారంభించారు. మహిళలు పెద్ద సంఖ్య లో దీపారాధన చేశారు. శ్రీ దుర్గాలమ్మ ఆలయంలో జరుగుతున్న జాతరో త్సవాల్లో భాగంగా గురువారం సాయంత్రం 4గంటలకు తొలేళ్ల ఉత్సవం జరుగుతుంది. శ్రీ అమ్మవారిని మేళతాలాల తో తిరువీధుల్లో ఊరేగిస్తామని ఆలయ ఈవో తెలిపారు. ఈ కార్యక్రమంలో బుచ్చా రామిరెడ్డి దంపతులు తదితరులు పాల్గొన్నారు.

## కలిగొట్ల స్నిగ్ధ శ్రీదేవి ఫౌండేషన్ ఛైర్మన్ ఆర్థిక సహాయం

భీమునిపట్నం : స్థానిక చిన్న బజార్ లో నివాసం ఉంటున్న బత్తిన సత్యనారాయణ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. కాగా ఈ విషయం తెలుసుకున్న కలిగొట్ల స్నిగ్ధ శ్రీదేవి ఫౌండేషన్ చైర్మన్ కలిగొట్ల శ్రీరామచంద్ర మూర్తి ఆయనకు వైద్యుల ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం అందించారు.ఈ కార్యక్రమంలో మొకర శంకర్, గంధ రాము,ఊడికల లక్ష్మణ్ పాల్గొన్నారు.

## ప్రభుత్వాలు మారినా మా రాతలు, మారలేదు

### గుమ్మ పంచాయతీ, కరకవలస, పొర్లు గ్రామ గిరిజనులు



అనంతగిరి : అనంతగిరి మండలంలో గుమ్మ పంచాయతీ కరకవలస, పొర్లు, గిరిజన గ్రామాలకు రోడ్డు సౌకర్యం లేక స్థానిక వాహన చోదకులు నానకష్టాలు పడుతున్నారు. చెరుకు బిడ్డ గ్రామంనుండి సుమారుగా రెండు కిలోమీటర్ లోపల 5గిరిజన గ్రామాల్లో ఉన్నాయి. అయితే ఈ గ్రామాలలో పూర్వం అప్పటి ప్రభుత్వం పనికి ఆహార పధకంలో నిర్మించుకున్నారు. అప్పటినుండి ఇప్పటివరకు రోడ్డు ఏ విధమైన మరమత్తు పనులు చేపట్టక పోవడం రోడ్డు అస్తవ్యస్తంగా ఉంది మరమ్మత్తులు నిమిత్తం అధికారులకు విన్న వించుకున్న పట్టించుకోవడంలేదని పై గ్రామాల ఆదివాసీ ప్రజలు ఆవేదన చెందుతున్నారు. రాత్రుల్ల సమ యంలో ప్రయాణం చేయాలంటే చాలా ఇబ్బందులు పడుచున్నామని అత్యవసర ప్రయాణానికి చాలాఇబ్బంది పడుతున్నామని అత్యవసర ఆరోగ్య సమస్యలు తలెత్తినప్పుడు రోడ్డు బాగులేకపోవడంతో వాహనదారులు, ఆటోలు, ముందుకు రాలేని పరిస్థితి ఏర్పడు తుందని ఒకనొకసందర్భాలలో ప్రాణాలు పోతు న్నాయని గిరిజనులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డు మరమత్తు పనులు చేపట్టాలనివారు కోరుతున్నారు.

## ఉత్తరవాహినిలో చురుగ్గా పూడిక తీత పనులు



నర్సీపట్నం : ఈ నెల 21న మహాశివరాత్రి సమీపిస్తుండంతో నర్సీపట్నం బలిఘట్టం ఉత్తరవాహినిలో పేరుకుపోయిన చెత్తా చెదారాన్ని తొలగిస్తున్నారు. నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేష్ ఆదేశాలతో మున్సిపల్ కమిషనర్ టి.కృష్ణవేణి నేతృత్వంలో ఈ పనులు చేపడుతున్నారు. నదిలో నిర్మించిన చెక్డ్యామ్ కారణంగా నీటి ప్రవాహం నిలిచిపోయి ప్లాస్టిక్ వ్యర్థాలు, బురద పేరుకుపోయి దుర్వాసన వస్తోంది. నీరు మొత్తం పాడ వ్వడంతో ఇటీవల చెక్డ్యామ్ గేటు ఎత్తి పాత నీటిని విడిచిపెట్టారు. మహాశివరాత్రి ఉత్సవాలు జరగనున్న నేపథ్యంలో వేలాది మంది భక్తులు ఇక్కడ పవిత్ర స్నానాలు ఆచరించేందుకు వస్తారు. వీరికి ఎటువంటి ఇబ్బంది ఉండకూడదని భావించి ఉత్తరవాహినిలో బురద, పూడిక తొలగింపునకు చర్యలు తీసుకున్నారు. స్నానఘాట్ మొత్తం శుభ్రం చేయిస్తున్నారు.

## భీమిలి ప్రభుత్వ ఆసుపత్రిలో ఇకనుంచి ఉచితంగా ఫిజియోథెరపీ వైద్యసేవలు



భీమునిపట్నం: స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో ఇక నుంచి ఉచితంగా ఫిజియో థెరపీ వైద్య సేవలు అందించనున్నట్లు ఆసు పత్రి వర్గాలు చెప్పారు. నిత్యం ఒ.పి కి ఎంతోమంది రోగులు వెన్నునొప్పి, భుజం నొప్పి, తుంటి ఎముక నొప్పి, పక్షవాతం మెడ నొప్పులకు, ఇతర దీర్ఘకాలిక కండరాల నొప్పులతో పేద రోగులు వస్తుంటారనీ తెలిపారు. అయితే ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సిద్దార్థ డాక్టర్ ఆదిత్య తో కలిసి ఉచితంగా ఫిజియోథెరపీ వైద్య సేవలను అందించాలనీ కోరారు. దాంతో స్థానిక డాక్టర్ ఎం ఆదిత్య ఫిజియోథెరపిస్ట్ సహకారంతో ఉచితంగా అత్యాధునిక ఫిజియోథెరపీ పరికరాలతో ఇకపై ఫిజియో థెరపీ వైద్య సేవలను ఆసుపత్రి సూపరెండెంట్ డాక్టర్ సిద్ధార్థకుమార్ ప్రతిరోజు ఉదయం 11నుంచి ఫిజియోథెరపీ వైద్య సేవలను ఉచితంగా అందించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ వసుంధర మాట్లాడుతూ ఈ తరహా రోగులను ఓపెన్ నుండి ప్రత్యేక పరచి ప్రతిరోజు వారికి ఫిజియోథెరపీ వైద్య సేవ లు అందేలా చూస్తామనీ అన్నారు.

మొదటి పేజీ తరువాయి

## తీవ్ర రుణభారంనుంచి డిస్కంలను గట్టెంక్కించాలి

ఈ ప్లాంట్ను విస్తరించడానికి ప్రణాళికలు రూపొందించాలని చెప్పారు. జెన్కో థర్మల్ కేంద్రాలకు నాణ్యమైన బొగ్గు వచ్చేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నాణ్యమైన బొగ్గుతో ప్లాంట్ల సామర్థ్యం పెరుగుతుందని అన్నారు. హైడ్రో రివర్స్ పంపింగ్ ప్రాజెక్టులపైనా ద ృష్టిపెట్టాలని సీఎం ఆదేశించారు. రాష్ట్రం విద్యుత్ అమ్మకాల కోసం ఇన్వెస్టర్ల కోసం ఎక్స్పోర్టు పాలసీ రూపొందించాలన్నారు. విద్యుత్ రంగంలో అవినీతికి చోటు లేకుండా చూడాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. క ృష్ణపట్నం, వీటీపీఎస్? ప్రాజెక్టులను వెంటనే పూర్తిచేయాలని ఆయన ఆదేశాలు జారీ చేశారు.

## సీఐడీ విభాగానికి చెందిన దీపికకు ఎస్పీగా పదోన్నతి

ప్రభుత్వం నియమించిన విషయం తెలిసిందే. ఐఏఎస్ విభాగంలో కృతికా శుక్లా, ఐపీఎస్ విభాగంలో దీపిక దిశ ప్రత్యేక అధికారిణిలుగా నియమితులయ్యారు.

దిశ చట్టంలో ప్రత్యేకతలు

మహిళలు, చిన్నారులపై లైంగిక దాడులు, వేధింపుల కేసుల్లో ఐపీసీ 354 ఎఫ్, 354 జి సెక్షన్లను అదనంగా చేర్చారు. ఏడు రోజుల్లో దర్యాప్తు, 14 పని రోజుల్లో విచారణ పూర్తి. దిశ చట్టం కింద నమోదైన కేసులను డీఎస్పీ స్థాయి అధికారి పర్యవేక్షిస్తారు. దర్యాప్తు కోసం రాష్ట్రంలో 18 ప్రత్యేక దిశ పోలీస్ స్టేషన్లు. ప్రతి జిల్లాలో ప్రత్యేకంగా దిశ కోర్టులు. 13 మంది ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ల నియామకం. రేప్, గ్యాంగ్ రేప్లకు పాల్పడితే ఉరిశిక్ష. చిన్నారులపై లైంగిక వేధింపులకు పాల్పడితే జీవితఖైదు. సోషల్ మీడియా, డిజిటల్ మీడియాలో మహిళలను వేధిస్తే మొదటిసారి రెండేళ్లు జైలు శిక్ష. రెండోసారి తప్పు చేస్తే నాలుగేళ్లు జైలు శిక్ష. అత్యాచారం కేసుల్లో శిక్ష పడిన దోషులు అప్పీలు చేసుకునే గడువు 180 రోజుల నుంచి 45 రోజులకు కుదింపు. మహిళలు, చిన్నారులపై అక ృత్యాలకు పాల్పడే వారి వివరాలను అందరికీ తెలిసేలా డిజిటల్ (ఆన్లైన్) రిజిస్టర్లో నమోదు చేస్తారు. మంగళగిరి, విశాఖపట్నం, తిరుపతిలో ఫోరెన్సిక్ ల్యాబ్ల ఆధునికీకరణ. తిరుపతి, విశాఖపట్నంలో రెండు డీఎన్ఏ సెంటర్లు. బయాలజీ, సెరాలజీ, సైబర్ ల్యాబ్లు. దిశ పోలీస్ స్టేషన్లో పనిచేసే వారికి 30 శాతం ప్రత్యేక అలవెన్సు. కేసుల దర్యాప్తునకు నెలకు రూ.లక్ష. రాష్ట్రంలో మహిళా పోలీస్ స్టేషన్ల అప్గ్రేడేషన్. ఒక డీఎస్పీ, మూడు ఎస్ఐ పోస్టులు మంజూరు. బాధితుల కోసం ప్రత్యేకంగా ఆసుపత్రుల్లో గైనకాలజీ పోస్టుల భర్తీ. అన్యాయానికి గురైన మహిళ రాష్ట్రంలో ఎక్కడైనా ఫిర్యాదు చేసేలా జీరో ఎఫ్ఐఆర్ సౌకర్యం.

## రాజమండ్రిలో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేయాలి

వైఎస్సార్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో రాయలసీమ, రాజమండ్రిలో హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు అంగీకరించిన విషయాన్ని గుర్తు చేశారు. ఇక రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పోలవరం ప్రాజెక్ట్కు ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనివ్వాలని కోరారు. ఆర్అండ్ఆర్ ప్యాకేజీ విషయంలో కేంద్రం నుంచి స్పష్టత తీసుకోవాలని సూచించారు.

## రాష్ట్రాన్ని నాశనం చేస్తున్నారు

ఆడుతున్నారని ఎద్దేవా చేశారు. మనకు మూడు రాజధానులు అని చెప్తే నవ్వుతారని సెటైర్ వేశారు. అమరావతిలో ఇన్సైడర్ ట్రేడింగ్ అని ప్రచారం చేశారు. ఎక్కడో నందిగామ, నూజివీడులో భూములు కొంటే.. అది కూడా ఇన్సైడర్ ట్రేడింగ్ అవుతుందంట. విశాఖలో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసుకుని.. రాష్ట్రాన్ని నాశనం చేయాలని చూస్తున్నారు. వైసీపీ ప్రభుత్వానికి విశాఖపై ప్రేమ లేదు. విశాఖలో ఉన్న పరిశ్రమల్ని వెళ్లగొట్టారు. ప్రజలు 3 రాజధానుల చుట్టూ తిరుగుతూనే ఉండాలి. ఇష్టానుసారం సిమెంట్, పెట్రోల్, విద్యుత్, ఆర్టీసీ ఛార్జీలు పెంచారు. తప్పు చేస్తే ఎప్పటికైనా ప్రజాకోర్టులో శిక్ష తప్పదు. కేసీఆర్తో కలిసి జగన్ ఏపీ ప్రజల చెవిలో పువ్వులు పెట్టాడు. పీఆర్సీ ఇవ్వలేదు.. ఉద్యోగ సంఘాలు ఏం చేస్తున్నాయి? అని చంద్రబాబు ప్రశ్నించారు.

## ఏపీడబ్ల్యూఆర్డీసీకి నాబార్డ్ రూ.1931 కోట్ల రుణం

కలుగుతుందని తెలిపారు. అంతే కాకుండా జల్లేరు వద్ద 14 టీఎంసీల సామర్థ్యం గల తాగునీటి రిజర్వాయర్ ద్వారా ప్రాజెక్టు గ్రామాల్లో 26 లక్షల మందికి తాగునీటి సదుపాయం కల్పించే అవకాశం కూడా ఉందని తెలిపారు. ఈ ప్రాజెక్టు మార్చి 2022 నాటికి పూర్తి అయ్యే అవకాశం ఉందని ఆయన తెలిపారు.

## విశాఖలో ఐటీ కంపెనీలకు అన్ని వసతులు కల్పిస్తాం



జిల్లా కలెక్టర్ తో ఒక సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అంతకు ముందు మిలీనియం టవర్స్ను సందర్శించారు. సందర్శించి అక్కడ ఉన్న ఉద్యోగులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎలక్ట్రికల్ మోటారు సైకిళ్లను పరిశీలించారు. ఈ సమావేశంలో ఐటి కంపెనీలకు సంబంధించిన సిఇఓలు, ఎపిఐఐసి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పేదల పెన్నిధి

### రాష్ట్ర ఎస్. సి. కమిటీ చైర్మన్ గొల్ల బాబు రావు



శ్రీకాకుళం : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పేదల పెన్నిధి అని రాష్ట్ర ఎస్. సి. కమిటీ చైర్మన్ గొల్ల బాబు రావు తెలిపారు. బుధవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరం లో పాత్రికేయులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, మే 31న పదవీ ప్రమాణ స్వీకారం చేసాక ముఖ్యమంత్రి అనేక నిరుపేదలకు, బడుగు, బలహీన వర్గాలకు అనేక సంక్షేమ పథకాలు, అభివృద్ధి పథకాలు సాహసోపేతంగా అమలు చేస్తున్నారని తెలిపారు. ఎస్.సి. చైర్మన్ గా తనను నామినేట్ చేసాక మొదటి సారిగా జిల్లా కు విచ్చే య డం జరిగిందని అన్నారు. ఎస్.సి. లకు అమలు చేస్తున్న అభివృద్ధి సం,క్షేమ కార్యక్రమాలు, అట్రాసిటీ కేసులు, బ్యాక్ లాగ్ పోస్టుల భర్తీ, ఉద్యోగాలలో రోస్టర్ అమలు వంటి అంశాల పర్యవేక్షణ కోసం జిల్లా పర్యటనకు విచ్చేసామని తెలిపారు. ఈ రోజు ఎస్.సి.ల సమస్యలను తెలుసుకుని ప్రభుత్వానికి తెలుపుతామని అన్నారు. అణగారిన వర్గాలకు బాసటగా నిలిచే గురుతర బాధ్యత తమపై ఉందన్నారు. ఎస్.సి. పెద్దలు, యువత యొక్క సమస్యలను పరిష్కారం చేస్తామన్నారు. సమీక్ష ద్వారా వివరాలను తెలుసుకుని, ముఖ్యమంత్రివర్యులకు కమిటీ ద్వారా నివేదికను అంద చేస్తామన్నారు. 5గురు ఎస్.సి.లను ఉప ముఖ్య మంత్రులు గా నియమించిన ట్లు తెలిపారు. ఇది పేదల ప్రభుత్వమని, బీసీ, ఎస్.సి, మైనారిటీ ల అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. రైతు భరోసా, అమ్మ ఒడి, ఉగాది నాటికి ఇళ్ల స్థలాల పంపిణి వంటి సాహసోపేతమైన సంక్షేమ పథకాలు అమలు చేయడం ముఖ్యమంత్రికే చెల్లిందన్నారు. బ్యాక్ లాగ్ పోస్ట్ లు భర్తీ చేస్తామని, తెలిపారు. అనంతరం ఎస్.సి. నాయకులు, యువత నుండి వినతులు స్వీకరించారు. ఈ సమావేశంలో కమిటీ సభ్యులు కంబాల జోగులు, కె. చిట్టి బాబు, వి. ఎలీజా, ఏ. జోగారావు, వై. శ్రీనివాస్ రెడ్డి, రెవిన్యూ డివిజనల్ అధికారి ఎం.వి.రమణ, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ నీటి సరఫరా ప్రాజెక్టులలో నాణ్యత

## వియమ్ఆర్‌డిఏ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్



సాగర్‌నగర్ : గ్రామీణ ప్రాంతాలలో రక్షిత మంచినీటి సరఫరా ప్రాజెక్టులలో నాణ్యతకు పెద్ద పీట వేస్తున్నట్లు వియమ్ఆర్‌డిఏ ఎగ్సిక్యూటివ్ ఇంజనీర్ బి.ఉమాశంకర్ తెలిపారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం సివిల్ ఇంజనీరింగ్ విభాగంలో బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన గ్రామీణ నీటి సరఫరాలో అనుసరిస్తున్న వ్యూహాలు, కొత్త మార్పులు అనే అంశంపై ప్రసంగించారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రస్తుత, భవిష్య అవసరాలకు అనుగుణంగా రక్షిత నీటి సరఫరా ప్రాజెక్టులను డిజైన్ చేయడం జరుగుతుందన్నారు. నీటి రిజర్వాయర్లు, ఓవర్‌హెడ్ ట్యాంకుల నిర్మాణంలో తీసుకుంటున్న జాగ్రత్తలు, స్థలం ఎంపిక, పైప్‌లైన్ల అమరికలో వినియోగించే సాంకేతిక పరిజ్ఞానాన్ని ఆయన వివరించారు. ఈ సందర్భంగా సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానాలిచ్చారు. సివిల్ ఇంజనీరింగ్ విభాగం అధిపతి ప్రొఫెసర్ కె.వి.రమేష్ అద్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థి వ్యవహారాల విభాగం డైరక్టర్ ప్రొఫెసర్ కె.వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

# మహిళా ప్రాంగణం మరింత అభివృద్ధికి చర్యలు

## - సంయుక్త కలెక్టర్ ఎల్. శివ శంకర్



విశాఖపట్నం : మహిళా సాధికారత నైపుణ్యాభివృద్ధి సంస్థ (మహిళా ప్రాంగణం) మహిళలకు శిక్షణనిచ్చి ఉపాధి కల్పించడ మే కాకుండా మహిళలకు ఆత్మస్థైర్యం పెంచేందుకు తోడ్పడుతుందని సంయుక్త కలెక్టర్ శివశంకర్ పేర్కొన్నారు. వివిధ విభాగాలలో శిక్షణనిచ్చే సంస్థను మరింత అభివృద్ధి చేయాలని ఆయన సూచించారు. సంస్థకు అదనపు ఆదాయాలు లభించేందుకు ప్రభుత్వ శాఖల శిక్షణా కార్యక్రమాలను కూడా మహిళా ప్రాంగణంలో నిర్వహించాలన్నారు. శిక్షణకు వచ్చే అభ్యర్థులకు అవసరమైన అన్ని వసతులు కల్పించాలని అంతేకాకుండా ఆహ్లాదకరమైన వాతావరణం ఉండేవిధంగా ప్రాంగణాన్ని తీర్చిదిద్దాలన్నారు. ప్రాంగణానికి అవసరమైన మొక్కలు, చెట్లు, కూరగాయల విత్తనాలను సరఫరా చేయాలని హార్టికల్చర్ అధికారులను ఆదేశించారు. శిక్షణ పొందిన వారికి ఉపకార వేతనాలను ఎప్పటికప్పుడు అందించేందుకు చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఫ్యాషన్ టెక్నాలజీ బ్యూటిఫికేషన్ ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ లతోపాటు ఆశ, ఏఎన్ఎం, హాస్టల్ వార్డెన్ మొదలైన శిక్షణలు ఇస్తున్నట్లు పేర్కొన్నారు. అన్ని ప్రభుత్వ పాఠశాలల యూనిఫామ్స్ మహిళా ప్రాంగణం కుట్టు శిక్షణ కేంద్రంలో తయారయ్యే విధంగా కాంట్రాక్ట్ లు ఇప్పించేందుకు కృషి చేస్తామన్నారు.ఈ సమావేశంలో స్త్రీ శిశు సంక్షేమ శాఖ పథక సంచాలకులు సీతామహాలక్ష్మి, బీసీ కార్పొరేషన్ ఈడీ

పెంటోజీరావు, మహిళా ప్రాంగణం డిఎం అరుణ కుమారి తదితరులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రికి కాశీ విశ్వేశ్వర ఆలయంలో

# ప్రత్యేక పూజలు



మధురవాడ : మహా విశాఖ 4వ వార్డు పరిధి బక్కన్నపాలెం నారాయణ రెడ్డి లేఔట్ లో వేంచేసి ఉన్న శ్రీ కాశీ విశ్వేశ్వర ఆలయం లో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఈనెల 21న తెల్లవారుజాము నుండి విశేష పూజలు అర్చనలు జరగనున్నాయని అలాగే సాయంత్రం లింగోద్భవ సమయంలో 121 కొబ్బరికాయలతో అభిషేకాలు చేయనున్నామని భక్తులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించి మహాదేవుని పాత్రులు కాగలరని కోరారు. మరిన్ని విశేష పూజా కార్యక్రమాల కోసం ఆలయ అర్చకులు గురునాథ రామ శర్మ సంప్రదించాలని పాత్రికేయుల సమావేశంలో తెలిపారు. ఈ కార్యక్రమంలో దంతులూరి వెంకటరామరాజు, పోతున శివ, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు

# మెప్మా ఆర్పీలపై అసభ్యకరంగా ప్రవర్తించిన ఎస్ఐ సూర్యనారాయణపై చర్యలు తీసుకోవాలి

## డీసీపీ రంగారెడ్డికి వినతిపత్రం సమర్పించిన సిటు నాయకులు



విశాఖపట్నం : మెప్మా ఆర్పీ నాయకులను ఎంవిపి పోలీసు స్టేషన్‌లో అక్రమంగా నిర్బంధించి, మహిళలని కూడా చూడకుండా వారిపట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన ఎస్ఐ సూర్య నారాయణ పై కేసులు నమోదు చేయాలని డీసీపీ రంగారెడ్డికి సిటు నాయకులు వినతిపత్రం సమర్పించారు. బుధవారం డీసీపీ కార్యాలయానికి చేరుకున్న సిటీ నాయకులు మెప్మా ఆర్పీ నాయకుల పట్ల పోలీసుల దురుసు ప్రవర్తనను ఖండించారు. చట్టం తెలిసిన పోలీస్‌వారే చట్టాన్ని పోలీస్ స్టేషన్‌లోనే ఉల్లంఘించారు. మహిళా పోలీసులు వున్నా ఎస్.ఐ సూర్యనారాయణే మహిళలపై స్వయంగా దాడి చేసారు. మహిళలకు ఇవ్వాల్సిన కనీస గౌరవాన్ని కూడా ఇవ్వలేదు. ఇది పూర్తిగా చట్ట వ్యతిరేకం, అన్యాయం, అనైతికం. ఈ మొత్తం ఘటన సి.సి. కెమెరాల్లో రికార్డు అయ్యింది. ఈ కార్యక్రమానికి సిఐటియు నగర అధ్యక్షులు ఆర్.కె.ఎస్.వి.కుమార్, నాయకులు వై.రాజు, ఎం.సుబ్బారావు, పి.మణి, ఎం.కామేశ్వరీ, ప్రియాంక, సత్య తదితరులు ఉన్నారు.

# మేజర్ పోర్టు ఉద్యోగుల జీతాలు పెంపుదల

## హార్బర్ అండ్ పోర్ట్ పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు చౌదరి అప్పారావు

మాధవధార : మేజర్ పోర్టులలో పని చేయుచున్న మొదటి మరియు రెండవ తరగతి ఆఫీసర్లందరకూ వేతన ఒప్పందం జరిగింది తెలియజేయడానికి సంతోషిస్తున్నానని హార్బర్ అండ్ పోర్ట్ పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు చౌదరి అప్పారావు ఒక ప్రకటనలో తెలియజేశారు. బుధవారం పత్రికా ప్రకటనలో పేర్కొంటూ పైన పేర్కొన్న ఉద్యోగస్తులకు 2017వ సంవత్సరం జనవరి 1వ తేదీ నుండి 15 శాతం ఫిట్‌మెంట్‌తో వారికి రావలసిన ఎరియర్స్ పేమెంట్ మరియు నూతన పేస్కేళ్లతో నూతన జీతములు ఫిబ్రవరి నెల నుంచి చెల్లించుటకు విపిటి మేనేజ్‌మెంట్ ఏర్పాటు చేస్తున్నారని పేర్కొన్నారు.

విపిటి మేనేజ్‌మెంట్ వారితో ఈ విషయమై మరియు డ్రాప్ ఇన్‌మెన్షన్ ఎరియర్స్ విషయముల గురించి చర్చలు జరిగాయని ఈ సందర్భంగా హార్బర్ అండ్ పోర్ట్ పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు చౌదరి అప్పారావు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# యూత్ సర్వీసెస్ ఎండి సి.నాగమణి పర్యటన




విశాఖపట్నం : యూత్ సర్వీసెస్ సంచాలకులు, మేనేజింగ్ డైరెక్టర్ సి. నాగమణి బుధవారం విశాఖపట్నం లో పర్యటించి తనిఖీలు నిర్వహించారు. యువజన సర్వీసుల విభాగం విశాఖపట్నం కార్యాలయాన్ని సందర్శించి వివిధ కార్యక్రమాలపై సమీక్షించి సిబ్బంది యొక్క పనితీరును తనిఖీ చేశారు. అనంతరం ప్రభుత్వ డిగ్రీ మహిళా కళాశాల సందర్శించారు విద్యార్థులను ఉద్దేశించి ఐఏఎస్ పాస్ కావడానికి ఏ విధంగా తర్ఫీదు పొందాలి, ఇప్పటి నుంచి ఏ రకమైన విద్యాభ్యాసం చేయాలి, వివిధ పాఠ్యాంశాల పఠనం పై ఉపన్యసించారు.

ఈ కార్యక్రమంలో సెట్విన్ సీఈఓ బి. శ్రీనివాసరావు, కళాశాల ప్రిన్సిపాల్ శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గీతంలో శివాజీ జయంతి



సాగర్‌నగర్ : మరాఠా వీరుడు ఛత్రపతి శివాజీ 390వ జయంతి ఉత్సవాన్ని బుధవారం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఆవరణలోని శివాజీ విగ్రహం వద్ద నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ, ప్రో- వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎన్.శివప్రసాద్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె.వి.జి.డి.బాలాజీ, గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సి.ధర్మరాజు పాల్గొని నివాళులర్పించారు. ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ మాట్లాడుతూ దేశాభిమానం మెండుగా గల ఛత్రపతి శివాజీ స్వాతంత్ర్య సమరయోధుడుగా పేర్కొన్నారు. లక్ష్య సాధనకు శక్తి, యుక్తులను ఏకీకృతం చేయాలనేది శివాజీ జీవితం తెలిపే సత్యమన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఇసిఇ విభాగం అధిపతి ప్రొఫెసర్ పి.వి.వై. జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# మార్చి 1వ తేదీ నాటికి ఇళ్ల లేఅవుట్లు పూర్తి చేయాలి

## సిసిఎల్ఎ నీరబ్ కుమార్ ప్రసాద్



విశాఖపట్నం : మార్చి నెల 1వ తేదీ నాటిక పేదలందరికీ ఇల్లు పథకంలో గుర్తించిన భూములలో లే అవుట్లను సిద్ధం చేయాలని సిసిఎల్ఎ నీరబ్ కుమార్ ప్రసాద్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన హైదరాబాద్ నుండి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పేదలందరికీ ఇల్లు పథకంలో లబ్ధిదారులకు ఉగాదినాడు పట్టాల పంపిణీ చేస్తారని, దీనికి గుర్తించిన ప్రభుత్వ భూముల లో ఈనెల 25 నాటికి లేఅవుట్లను సిద్ధం చేయాలని ఆదేశించారు. అవసరమైన జిరాయితీ భూములను కొనుగోలు చేసే ప్రక్రియను వేగవంతం చేయాలని, ఆ భూములలో మార్చి 1వ తేదీ నాటికి లే అవుట్లను పూర్తి చేయాలన్నారు. విశాఖపట్నం నుండి పాల్గొన్న కలెక్టర్ వినయ్ చంద్ మాట్లాడుతూ భూసేకరణ వేగంగా నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ఈ వీడియో కాన్ఫరెన్సో అమరావతి నుండి రెవెన్యూ శాఖ స్పెషల్ కమిషనర్ హరి నారాయణ్ పాల్గొన్నారు. విశాఖపట్నం నుండి కలెక్టర్ తో పాటు సంయుక్త కలెక్టర్ లు ఎస్ ఎల్ శివ శంకర్, ఎమ్. వేణుగోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION**

Total No of Tenders :2 Date:19.02.2020

| S. No | Tender Notice No. | No of Works | Value of Works (ECV) | Download Starting Date | Download End Date | Last Date of Submission of Bid | Date of Opening Tenders | Contact Phone No |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | MECHANICAL SECTION E-PROC.T.N.NO.50/2019-20/EE(Mech), Dt:18.02.2020 | 2 Nos | Rs.28.80 Lakhs | 19.02.2020 @ 2.00 PM | 04.03.2020 @ 2.00 PM | 04.03.2020 @ 3.00 PM | 04.03.2020 @ 3.30 PM | 9966333342 |
| 2 | ANAKAPALLE 'E' PROC.SH.T.N.NO.25/ 2019-20/EE-VII/DB/ Dt:19.02.2020 | 2 Nos | Rs.22,83,884/- | 19.02.2020 @ 10.00 PM | 24.02.2020 @ 10.30 AM | 24.02.2020 @ 10.45 AM | 24.02.2020 @ 11.00 AM | 9704199235 |

Note: For any other details required in respect of above Tender Notice please contact concerned Phone No before applying for tender schedules and visit us @ www.apeprocurement.gov.in

For COMMISSIONER

స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ విశాఖ

## ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి వికేంద్రీకరణలో భాగంగా

# మూడు రాజదానులకు మద్దతుగా అవగాహన సదస్సు



విశాఖపట్నం : ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తూన్న జనరంజక పాలన చూసి ఓర్వలేక ప్రతిపక్షనేత చంద్రబాబు, ఆయన కుమారుడు లోకేష్ బాబులు రాష్ట్రంలో అలజడి అశాంతిని రేకెత్తిస్తున్నారని జిల్లామంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు మండిపడ్డారు. వై.ఎస్.ఆర్.సి.పి స్టూడెంట్ యూనియన్ విశాఖపట్నం పార్లమెంట్ ప్రెసిడెంట్ బి.కాంతరావు ఆద్వర్యంలో ఆ రోజు ఆంధ్రయూనివర్సిటి సి.ఆర్.రెడ్డి స్నాతకోత్సవం మందిరంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి వీకేంద్రీకరణలో భాగంగా మూడు రాజదానులకు మద్దతుగా అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అథిదులుగా రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి వర్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు గారు వై.ఎస్.ఆర్.సి.పి యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు కాపు కార్పోరేషన్ చైర్మెన్ ఎమ్.ఎల్.ఏ జక్కంపూడి రాజా గారు హాజరైనారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అన్ని జిల్లాలతో పాటు అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి చెందాలని ఉద్దేశ్యంతో మూడు రాజదానులను ఏర్పాటు చేసెందుకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సంచలనాత్మక నిర్ణయం తీసుకున్నరని కోనియాడారు. అన్ని అర్హతలు ఉన్న మన విశాఖను పరిపాలన రాజదానిగా చేస్తే ప్రతిపక్షనేత చంద్రబాబు & కో పరిపాలన వీకేంద్రీకరణ అడ్డుకోనేందుకు పన్నగాలు పన్నడం దుర్మగ్గం అన్నారు. అన్ని అర్హతలు ఉన్న విశాఖ 13 జిల్లాలకు గుండెలాంటిదని ఈ ప్రాంతం అభివృద్ధి చెందడం వలన వెనుకబడిన శ్రీకాకుళం, విజయనగరంతోపాటు మిగతా జిల్లాల్లో కూడా అభివృద్ధి చెందుతాయని అశాభావం వ్యక్తం చేసారు. ఉత్తరాంద్ర ప్రజల బిక్షతోనే ముఖ్యమంత్రి అయిన చంద్రబాబు కుట్రాలు, కుతంత్రాలుతో ఈ ప్రాంతానికి ద్రోహం చేస్తున్నరని విమర్శించారు. విశాఖ నుండి 4 అసెంబ్లీ స్థానాలు ఇచ్చిన ఎమ్.ఎల్.ఏ లు కూడా వ్యతిరేకించడం ఈ ప్రాంత ప్రజలు క్షమించరని చేతనైతే రాజీనామాలు చేసి గెలిచి చూడలని సవాలు విసిరానారు. రాష్ట్రన్ని అభివృద్ధి పదంలో నడిపిస్తామని అన్నారు. అరచేతిని అడ్డుకట్టవేసి సూర్యున్ని అభివృద్ధిచేస్తున్న జగన్‌మోహన్‌రెడ్డిని అపలేరని తెలిపారు. కాపు కార్పోరేషన్ చైర్మెన్ ఎమ్.ఎల్.ఏ జక్కంపూడి రాజా మాట్లాడుతూ ఎంతో మందిని గొప్పవారిగా తయారుచేసిన ఆంధ్రవిశ్వ విద్యాలయానికి రావడం ఇక్కడ విద్యార్థులతో గడపడం ఆనందంగా ఉన్నదని అన్నారు.



మూడు రాజదానులపై జరుగుతున్న ఈ చర్చ భవిష్యత్‌ను నిర్ణయించే సమావేశమును వెల్లడించారు. ఆనాడు 650 వాగ్ధానాలు ఇచ్చి ఏ ఒక్కటి అమలు చేయకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు మోసం చేసారని అన్నారు. దీని ఫలితంగా ప్రజలు తగిన బుద్ధి చెప్పినప్పటికి ప్రతిపక్షంలో ఉండి కూడ జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్న సుపరిపాలన అడ్డుకోనెందుకు కుట్రలు పన్నుతున్నారని విమర్శించారు. ఇంటికో ఉద్యోగం అని ఉన్న ఉద్యోగాలను కూడా టీపిన్ చేసిన గణుడు చంద్రబాబు అన్నారు. ప్రత్యేక హోదాను కేంద్రనుండి వచ్చిన నిదులు దుర్వినియోగం చేసి రాష్ట్రన్ని అదోగతి పాలు చేసారని విమర్శించారు. నేడు సంచలనాత్మక నిర్ణయాలతో 7 నెలలు లోనే ఇచ్చిన మాట కన్న ఎక్కువ అభివృద్ధి చేసి, చూపుతున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వి.ఎమ్.ఆర్.డి.ఏ చైర్మెన్ ద్రోణంరాజు శ్రీనివాసరావు గారు ఎమ్.ఎల్.ఏ లు తిప్పల నాగిరెడ్డి, గుడివాడ అమర్‌నాథ్, వై.సి.పి నగరఅధ్యక్షులు వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్, సమన్వయ కర్తలు అక్రమాని విజయనిర్మల, కోల గురువులు, ఆంధ్రయూనివర్సిటి రిజిస్టర్ ప్రొఫెసెర్ కె.వెంకటరావుగారు అధ్యక్షత వహించారు. ప్రొఫెసర్ కె.జాన్, పి. ప్రేమానందం, కె.సారున్‌రాజు గారు పాల్గొని ప్రసగించారు. ఆంధ్రయూనివర్శిటి ప్రెసిడెంట్ బి.మోహన్‌బాబు, రాష్ట్ర కార్యదర్శులు ఎమ్. కళ్యాణ్, ఎమ్. సురేస్, ఆర్. ప్రభాకర్ నాయుడు, కె. దీరజ్, నాగేంధ్ర, ఉమా విద్యార్థి నాయకులు సి.హెచ్. క్రాంతికిరణ్, సాయిక్రిష్ణ, నిషేక్, బాబా, సతీష్, రంజీత్, భరత్, నవీన్, సతీష్, రాజేష్, వెంకటేష్, విజయకృష్ణ, నవీన్‌దాస్, శివ, సంజేయ్, అఖిల్, రామచైతన్య, లీలాకృష్ణ, త్రినాథ్, మణికంఠ మరియు అదికసంఖ్యలో విద్యార్థులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

# విజయభాను సంపాదకీయం

## సామాజిక మార్పు రావాలి

రాజకీయపక్షాలు పరస్పర విమర్శలకు దిగేకన్నా సామాజిక మార్పు కోసం తమవంతుగా ఇంకా ఏమి చేయగలమనేది ఆలోచించడం మంచిది. మహిళా సాధికారత దిశగా ప్రభుత్వాలు చేయవలసింది ఎంతో ఉన్నది. 2019 డిసెంబర్ నాటి వివరాల ప్రకారం ప్రపంచ ఆర్థిక వేదిక జెండర్ గ్యాప్ ఇండెక్స్‌లో మన దేశం 112 వ స్థానంలో ఉన్నది. గతంలో కన్నా మరో నాలుగు స్థానాలు దిగజారింది. ఈ సూచిక స్త్రీ పురుష తారతమ్యాన్ని సూచించదు. మహిళలు సుప్రీంకోర్టు సాక్షిగా మరో అడ్డుగోడను బద్దలుకొట్టారు! సైన్యంలో మహిళా అధికారుల పట్ల సాగుతున్న వివక్షను తొలిగిస్తూ సుప్రీం కోర్టు తీర్పునిచ్చింది. మహిళా అధికారులకు నాయకత్వ బాధ్యతలు (కమాండ్) అప్పగించాలని స్పష్టంగా చెప్పింది. పదేండ్ల కిందటే హైకోర్టు తమకు అనుకూలంగా తీర్పు ఇచ్చినా, అమలు కాకపోవడంతో కేంద్ర ప్రభుత్వాన్ని సవాలు చేస్తూ పోరాడిన మహిళా అధికారులు అభినందనీయులు. మహిళలు శారీరకంగా బలహీనంగా ఉంటారని, గర్భందాల్చడంతోపాటు, మాతృత్వ, కుటుంబ బాధ్యతలుంటాయని కేంద్ర ప్రభుత్వం పేర్కొనడాన్ని న్యాయస్థానం తీవ్రంగా తప్పుపట్టింది. ఇది మూస ఆలోచనా విధానమని కొట్టివేసింది. సైనికులు గ్రామీణ ప్రాంతం నుంచి వచ్చిన మగవారు ఉంటారని, వారు మహిళ నాయకత్వాన్ని అంగీకరించలేరనే వాదనను కూడా న్యాయస్థానం అంగీకరించలేదు. ఇంతకాలం మహిళలను షార్ట్ సర్వీస్ కమిషన్‌కే పరిమితం చేస్తూ పూర్తి ఉద్యోగ కాలం, పురుషులతో సమాన ప్రయోజనాలు ఇవ్వకుండా తృణీకరిస్తున్నారు. మహిళలు తమకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించాలని, ప్రాధాన్యం ఇవ్వమని కోరడం లేదు. తాము పురుషులతో సమానంగా విధులు నిర్వహించడానికి సిద్ధంగా ఉన్నామంటున్నారు. తమకున్న అడ్డంకులను తొలిగించాలని కోరుతున్నారు. తమ వివక్ష చూపకూడదనేదే వారి వాదన. తాము సమాన బాధ్యతలు నిర్వహిస్తామని అంటున్నప్పటికీ, మీకు సాధ్యం కాదని తిరస్కరించడమే ఇంతకాలం సాగింది. మహిళలకు సమాన అవకాశాలు లభించకపోవడానికి వారి కృషిలో లోపం కాదని, మగవారి ఆలోచనా విధానమే అడ్డంకి అని దీనివల్ల స్పష్టమవుతున్నది. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం పోరాటం మినహా ఇతరరంగాల్లో పైస్థాయి పురుషులతో సమానంగా పైస్థాయి పదవులు పొందే అర్హత ఏర్పడ్డ ది. మహిళా కల్నల్ 850 మందితో కూడిన బెటాలియన్‌కు నాయకత్వం వహించవచ్చు. బ్రిగేడియర్, మేజర్ జనరల్, లెఫ్టినెంట్ జనరల్ మాత్రమే కాదు, సూత్రప్రాయంగా ఆర్మీ చీఫ్ కూడా కావచ్చు. కానీ పోరాట విధుల్లో చూపిన ప్రతిభ ప్రాతిపదికగా ఉంటుంది. మహిళలను పోరాట విధులకు నియోగించడం లేదు కనుక ఈ అనుభవం వారికి లభించదు. మహిళా అధికారులకు సైన్యంలోని పది విభాగాలలో సమాన అవకాశాలు కల్పించడంపైనే సుప్రీంకోర్టు విచారించింది. పోరాట విధుల్లో నియోగించడంపై విచారణ జరుగలేదు. పిటిషనర్లు లేవనెత్తిన అం శాలలో ఈ విభాగం లేదు. అయినప్పటికీ సుప్రీంకోర్టు తాజా తీర్పు ద్వారా మహిళలు ఏమీ సాధించలేదని అనలేము. కల్నల్ హోదా లో ఉన్న అధికారికి స్వతంత్రంగా విధులు నిర్వహించే అవకాశాలు లభిస్తాయి. సైన్యంలో ఇంజినీరింగ్- ఇన్-చీఫ్, గూఢచారి విభాగం అధిపతి వంటి ఉన్నత స్థానాలు పొందవచ్చు. వైద్య విభాగంలో అవకాశం ఇప్పటికే ఉండటంతో జనరల్, ఎయిర్ మార్షల్, అడ్మిరల్ హోదాలను అందుకున్నారు. తెలంగాణ బిడ్డ రాణి రుద్రమ శతాబ్దాల కిందటే పరిపాలనా విధులు నిర్వర్తించడమే కాకుండా కరవాలం దూసి కదనరంగంలో తన ప్రతాపాన్ని ప్రదర్శించింది. ఝాన్సీ లక్ష్మీభాయి పోరాటం తెలిసిందే. మహిళల నాయకత్వ లక్షణాలను కించపరుచడం, అడ్డుగోడలు నిర్మించడం భావ్యం కాదు. సుప్రీంకోర్టు ముందు కేంద్ర ప్రభుత్వం మహిళలకు వ్యతిరేకమైన వైఖరి తీసుకోవడం రాజకీయంగా కూడా వివాదాస్పదమైంది. మహిళా అధికారులు అర్హులు కాదని వాదించడం ద్వారా కేంద్ర ప్రభుత్వం మహిళలను అవమానించిందని కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాహుల్ గాంధీ విమర్శించారు. కానీ మహిళా అధికారుల తరపున వాదించిన బీజేపీ నాయకురాలు మీనాక్షి లేఖి మాత్రం హైకోర్టు తీర్పుపై సుప్రీం కోర్టుకు అప్పీలు చేసింది యూపీఏ ప్రభుత్వమే అనేది గుర్తు చేశారు. కేంద్రం తమ అభిప్రాయాన్ని సమర్పించింది కూడా యూపీఏ హయాంలోనే అని ఆమె అన్నారు. యూపీఏ, ఎన్డీయే ప్రభుత్వాలు రెండూ మహిళా అధికారులకు వ్యతిరేకంగా వ్యవహరించాయనేది స్పష్టం. వాస్తవానికి రాజ్యాంగంలో సమానత్వాన్ని గుర్తించినప్పటికీ, అన్ని రంగాలలో ఆచరించడం ఇప్పుడిప్పుడే సాగుతున్నది. సైన్యంలో కూడా వివిధ హోదాలలో మహిళలు కీలక బాధ్యత పోషించే సమయం వచ్చింది. కాకపోతే కేంద్ర ప్రభుత్వం మహిళా అధికారులకు వ్యతిరేకమైన వైఖరి తీసుకోక పోవలసింది. రాజకీయపక్షాలు పరస్పర విమర్శలకు దిగే కన్నా సామాజిక మార్పు కోసం తమవంతుగా ఇంకా ఏమి చేయగలమనేది ఆలోచించాలి

## నేడు ఎఫ్.సి.ఐ ఏపీ రాష్ట్ర సలహాసంఘం సమావేశం ఏర్పాటు

- ఏ.పీ. ఎస్ఎల్ సిసి చైర్మన్ పెద్దిరెడ్డి మిధున్ రెడ్డి ఆధ్వర్యంలో భేటీ..
- ఎఫ్ సిఐ ఏపీ సలహాసంఘం సభ్యులు హాజరు



అమరావతి : భారత ఆహారసంస్థ(ఎఫ్.సీఐ) ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సలహా సంఘం (ఏపీ.ఎస్ఎల్ సిసి) నేడు విజయవాడ ఎఫ్ సీఐ రీజనల్ కార్యాలయంలో సమావేశం కానుంది. లోక్ సభ సభ్యులు మరియు ఏపీ.ఎస్.ఎల్.సి.సి చైర్మన్ పెద్దిరెడ్డి మిధున్ రెడ్డి వారి ఆధ్వర్యంలో గురువారం జరగనున్న ఈ సమావేశానికి రాష్ట్ర సలహా సంఘం సభ్యులు హాజరు కానున్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో జరుగుతోన్న ధాన్యం కొనుగోలు ప్రక్రియ, రైతుకు అందుతున్న మద్దతు ధర, మరియు గోదాముల కొరత వాటి పరిస్తితి. ప్రజాపంపిణీ వ్యవస్థ పనితీరు వంటి అనేక అంశాలు ఈ సమావేశంలో చర్చించనున్నారు అని రాష్ట్ర సలహా సంఘం సభ్యులు బిర్లంగి ఉమామహేశ్వరరావు కాట్రగడ్డ విజయ్ కుమార్ లు తెలిపారు. ఈ సమావేశంలో ఆమరావతి రీజన్ ఎఫ్ సీఐ జనరల్ మేనేజర్ అమరేష్ కుమార్ మరియు డిప్యూటీ జీఎం శ్రీదేవి గార్లతో పాటు సంబందిత ఎఫ్ సీఐ, సివిల్ సప్లై అదికారులు పాల్గొంటారు.

## హెచ్ఐవి ఎయిడ్స్‌పై అవగాహన తప్పనిసరి



నర్సీపట్నం : ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ, విశాఖపట్నం ఎయిడ్స్ నియంత్రణ అధికారి డాక్టర్ పవన్‌కుమార్ ఆదేశాల మేరకు సమాజ భాగస్వామ్యమే నేచర్ మీ నేస్తం మొబైల్ ఐసిటిసి వారి సహకారంతో చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ స్కీమ్ వారి ఆధ్వర్యంలో బుధవారం నర్సీపట్నం మండలం చెట్టుపల్లిలో హెచ్ఐసి స్థితిని తెలుసుకుందా ఆరోగ్యఆంతో జీవిద్దాం నినాదంతో ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా నేచర్ మీ నేస్తం మొబైల్ ఐసిటిసి కౌన్సిలర్ సకల రామకృష్ణ మాట్లాడుతూ సంచార రథంలో ఉన్న టివి, డివిడి ద్వారా హెచ్ఐవి ఎయిడ్స్‌పై అవగాహన డాక్యుమెంటరీ చిత్రాలు చూపిస్తున్నామన్నారు. హెచ్ఐవి పరీక్ష ఆవశ్యకతను అందరికీ తెలియపరుస్తున్నామన్నారు. అవసరమైన వారిని గుర్తిస్తూ హెచ్ఐవి పరీక్ష చేయిస్తున్నామన్నారు. హెచ్ఐవి ఉన్నవారికి ఎఆర్‌టి మందులు గురించి ఉపయోగాలు కౌన్సిలింగ్ ద్వారా తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్‌టి ఎస్.భార్గవ్, ఎన్.వెంకటరావు, చైల్డ్ ఫండ్ లింక్ వర్కర్ స్కీమ్ ఎం.గణేష్, సమిదా, పి.గోపి, ఎన్‌జిఒ పిఎం బి.అప్పారావు, ఎఎన్ఎంలు, ఆశ, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సచివాలయ సిబ్బంది అంకితభావంతో పని చేయాలి



గొలుగొండ : సచివాలయ సిబ్బంది అంకిత భావం, చిత్తశుద్ధితో పని చేయాలని డిఎల్‌పిఒ శిరీషరాణి సూచించారు. బుధవారం గొలుగొండ మండలం గ్రామ సచివాలయం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. సిబ్బంది బాధ్యతతో పని చేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. అనంతరం ఆమె గ్రామంలో చెత్త నుంచి సంపద తయారు చేసే కేంద్రాన్ని పరిశీలించారు. అసంపూర్తిగా ఉన్న ఈ కేంద్రాన్ని చూసి ఆమె అసంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే పలు చోట్ల ఈ కేంద్రాలు నిరుపయోగంగా ఉండటం పట్ల ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కేంద్రాలు పని చేసే విధంగా గ్రామ కార్యదర్శులు చర్యలు తీసుకోవాలని ఆమె ఆదేశించారు. ఈ కేంద్రాల ద్వారా పంచాయతీలు పరిశుభ్రంగా ఉండటమే కాకుండా ఆదాయం కూడా పొందవచ్చని అన్నారు.

## జోన్-1 లో భారీగా అక్రమ నిర్మాణాలు



మధురవాడ : మహా విశాఖ జోన్ వన్ పరిధిలోని అక్రమ నిర్మాణాలపై అనిశా అధికారులు బుధవారం క్షేత్ర స్థాయి పరిశీలనా నిర్వహించారు. ఈ క్రమంలోనే ఐదవ వార్డులో ఏసీబీ అధికారులు రెండు అక్రమ నిర్మాణాలను గుర్తించారు. శ్రీ లక్ష్మీ నగర్ దగ్గర్లో ఉన్న ఒక భవనాన్ని అలాగే అల్లూరి సీతారామరాజు నగర్ లో ఒక నిర్మాణాన్ని గుర్తించారు. జోన్ 1 టౌన్ ప్లానింగ్ అధికారులతో కలిసి పూర్తిస్థాయిలో వాటిని పరిశీలించి అక్రమాలు జరిగినట్టు గుర్తించారు. ఈ సందర్భంగా ఏసీబీ అధికారుల పరిశీలనలో ఈ భవనాలు ఎటువంటి ప్లాన్ గాని అనుమతులు గాని లేకుండా నిర్మించినట్లు అలాగే జోన్ 1 లో అనేక చోట్ల అక్రమ కట్టడాలు ఉన్నట్లు పరిశీలనలో తేలింది. ఈ సందర్భంగా భవన యజమానుల నుండి పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అక్రమ నిర్మాణాలను ఏ సి బి అదనపు ఎస్పి షకీలా బాను, విశాఖ ఎసిబి డిఎస్పీఎస్. రంగరాజు. సిఐ లు జి అప్పారావు, రమేష్, జివిఎంసి టౌన్ ప్లానింగ్ విభాగం డి సి పి రాంబాబు, జోన్ వన్ ఏసీపి హరిదాసు, టి పి ఓ రఘునాథ్, టి టి పి ఎస్ వర్రపసాద్ పరిశీలించారు.

## కవి సమయం

### 'భగవత్ సంకల్పం'

అబ్బో! ఏముందో! ఎటుందో! ఎంతుందో!
ఎక్కడెక్కడ ఎమేమి దాచుకుంటుందో!
లాలి పోసుకొచ్చింది
డ్రస్సింగ్ రూమ్‌కెళ్లింది
తల్పు గెడవేసింది
నన్ను బైట నిలబెట్టింది ...॥అబ్బో॥
లోసుగులల్లా! ... ముసుగుల్లో
సింగారించుకొని
తల్పుగెడ తీసింది
అద్దం ముందు నిల్చునట్లు
నా ముందు నిల్చోంది
ఎగాదిగా చూసుకొని
తమాషా చూపిస్తుంది.
నీకు లేని అందాలు నా కున్నాయంటుంది
అది భగవత్ సంకల్పమే అంటుంది ...॥అబ్బో॥
కంటికెమో!... కాటుక దిద్దోంది
నుదుటకెమో!... పాపిడి బోట్టుపెట్టోంది
చెవులకెమో!.. లోలాకులు పెట్టోంది
వాలు జడకెమో!... జడగంటలు పెట్టోంది
మెడకెమో!.. రాళ్ల నక్లేస్ పెట్టోంది.
చేతివ్రేళ్లకెమో!... అంజి ఉంగరం పెట్టోంది
నడుంకెమో!.. వడ్డానం పెట్టోంది
బొడ్డుకుచ్చుకెమో!... వెండితాళం చెవిగుత్తు పెట్టోంది
అచ్చం గంగిరెడ్డులా!... ముస్తాబైయింది... ॥అబ్బో॥
మిటకరించి చూస్తున్నావ్... మిరిమిట్లు గెల్పు
చున్నదా! నా అందం అన్నది
చీ॥ చీ॥ ఎం మగోలయ్య మీరు.
ఎమిటా!.. ఎడ్డాలు
ఎమిటా!.. మీసాలు నాకులేని అందాలు నీకిచ్చాడు
అది భగవత్ సంకల్పమే!
మానును పైన చంపలకు తాకితే
చిరాకు... చిరాకు అన్పింది
దూరం.. దూరం అంటుంది... ॥అబ్బో॥


... కవితా రచన
యల్.సిద్ధూ

## పంచాంగం

| మాసం : మాఘ ; తిథి : ద్వాదశి సా.5.09; పూ.షా.ఉ.9.01; సా.వ.5.17ల 6.56. | గురువారం 20-02-2020 |
| --- | --- |

**మేషం** : కాంట్రాక్టర్లకు అధికమైన ఒత్తిడి తప్పదు. వాహన విషయంలో సంతృప్తి కానవస్తుంది. స్థిరాస్థి క్రయ విక్రయాలకు సంబంధించి ప్రముఖులతో సంప్రదింపులు జరుపుతారు. **వృషభం** : మీ కళత్ర మొండి వైఖరి, కుటుంబీకుల పట్టుదల మనశ్శాంతిని దూరం చేస్తాయి. ఇంటర్వ్యూలలో శ్రద్ధ వహించండి. విద్యార్థినులు ప్రేమ వ్యవహారాలకు దూరంగా ఉండాలి. విద్యార్థులు ఉన్నత విద్యల కోసం విదేశాలు వెళ్లేందుకు మార్గం సుగమవుతుంది. ఇతరుల ఆంతరంగిక విషయాలలో తలదూర్చకండి. **మిథునం** : కోర్టు వ్యవహారాలు వాయిదా పడటం మంచిదని గమనించండి. లీజు, ఏజెన్సీ, నూతన కాంట్రాక్టులు అనుకూలిస్తాయి. స్నేహ పరిచయాలు విస్త రిస్తాయి. **కర్కాటకం** : ఆహార వ్యవహారాలలో మెళుకువ వహించండి. ఉద్యోగస్తులకు పై అధికారుల నుంచి మంచి గుర్తింపు, రాణింపు లభిస్తుంది. షేర్ మార్కెట్ రంగాల వారికి సామాన్యం. పండ్లు, పూలు, కూర గాయల వ్యాపారస్తులుకు లాభదాయకం. **కన్య** : లిటిగేషన్ వ్యవహా రాలలో జాగ్రత్త వహించండి. ధనం సమయానికి అందుట వలన సంతృప్తి కాన వస్తుంది. బంధుమిత్రులతో సంబంధ బాంధవ్యాలు బాగుగా ఉంటాయి. దైవ, పుణ్య, సేవా కార్యక్రమాల పట్ల ఆసక్తి పెరుగుతుంది. విద్యార్థులు ఉన్నత విద్యల కోసం చేసే యత్నాలు అనుకూలిస్తాయి. ప్రయాణాలు అనుకూలిస్తాయి. **తుల** : కందులు, ఎండుమిర్చి, స్టాకిస్టులు, వ్యాపారస్తులు సంతృప్తి కానవస్తుంది. రవాణా రంగాలలో వారికి మిశ్రమ ఫలితం కానవస్తుంది. రచయితలకు, పత్రికా రంగంలో వారికి కీర్తి, గౌరవాలు పెరుగుతాయి. **వృశ్చికం** : కుటుంబీకుల నుంచి సమస్యలు తలెత్తే ఆస్కారం ఉంది. రియల్ ఎస్టేట్ రంగాల వారికి నూతన వెంచర్లు అనుకూలిస్తాయి. **ధనుస్సు** : స్త్రీలకు నూతన వ్యక్తుల పరిచయం ఎంతో ఇబ్బంది కలిగిస్తుంది. మార్కెటింగ్ రంగాల్లో వారికి, పత్రికా, ప్రైవేటు సంస్థల్లో వారికి మార్పులు అనుకూలిస్తాయి. ఊహించని ఖర్చులు వల్ల స్వల్ప ఇబ్బందులు తప్పవు. **మకరం** : ఉపాధ్యాయులకు ఒక సమాచారం ఆసక్తి కలిగిస్తుంది. స్త్రీలు ప్రముఖుల సిఫార్సుతో దైవ దర్శనాలను త్వరగా ముగించుకుంటారు.నిరుద్యోగులు భవిష్యత్ గురించి పథకాలు వేసిన సత్ఫలితాలు పొందుతారు. ఖర్చులు అధిక మవు తాయి. **కుంభం** : ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. చేపట్టిన పనులు మంద కొడిగా సాగుతాయి. ప్రముఖులను కలుసుకొని బహుతమతులు అందజేస్తారు. రావలసిన డబ్బు చేతికి అందడం వల్ల ఆర్థిక ఇబ్బంది అంటూ ఉండదు. స్త్రీలు తేలికగా మోసపోయే ఆస్కారం కలదు. **మీనం** : ఆర్థిక విష యాల్లో ఒకడుగు ముందుకు వేస్తారు. కాంట్రాక్టర్లకు అధికా రులతో అవగాహన కుదరదు. కోర్టు వ్యవహారాల్లో ప్లీడర్లకు, ప్లీడరు గుమస్తాలకు ఒడిదు డుకులు తప్పవు. కొంత మంది మీ సహాయం పొంది మిమ్మల్ని తక్కువ అంచనా వేయటం వల్ల ఆందోళనకకు గురవుతారు.

# సాయిబాబా చిన్న కథలు



### విద్య - వినయం


ప్రఖ్యాత విద్యావేత్త శ్రీ ఈశ్వరచంద్ర విద్యాసాగర్. ఒకసారి ఈశ్వర చంద్ర విద్యాసాగర్ ప్రక్క గ్రామంలో ఉపన్యాసం యివ్వడానికి వెళ్లాడు. విద్యాసాగర్ ఉపన్యసిస్తున్నారంటే జనం అధిక సంఖ్యలో వచ్చేవారు. ఒక బ్రిటిష్ ఆఫీసరు అతని ఉపన్యాసం వినడానికి చబయలుదేరాడు. అతడు ట్రెయిన్‌లో ఒక సూటుకేసుతో ప్రయాణం చేశాడు. అదే రైలులో విద్యాసాగర్ కూడా వున్నాడు. చేరవలసిన గ్రామం స్టేషన్‌లో ఈ యిద్దరూ రైలు దిగారు. ఆ ఆఫీసర్ రైలు దిగిన వెంటనే "ఏయ్! కూలీ, కూలీ అంటూ అరవడం మొదలుపెట్టాడు.. ఈశ్వర చంద్ర విద్యాసాగర్ ఆ ఆఫీసర్‌ను సమీపించి, "ఏమండీ! ఈ సూటుకేస్ చాలా చిన్నదే కదా! దీనిని మోయడానికి కూలీ ఎందుకు? మీరు మోయలేరా! అనవసరంగా డబ్బు ఎందుకు ఖర్చు చేస్తారు? పైగా ఇక్కడ ఎవరూ కూలీలు కనిపంచడం లేదు. టైమ్ కూడా వేస్టే." అన్నాడు.

ఆ ఆఫీసర్ "నేను ఆఫీసరును. నా సూట్‌కేసును నేనే మోసుకోవడం నాకు ఎంత అగౌరవం. నాకు ఎన్నో డిగ్రీలున్నాయి. అంత చదువుకుని ఇటువంటి మోటా పనులు నేను చేయలేను." అన్నాడు. విద్యాసాగర్ అప్పుడు, "విద్యకు వినయమే భూషణం. ఆడంబరము కాదు. ఇంత భారీ దేహాన్ని మోయగలుగుతున్నావు. ఇంత చిన్న పెట్టె మోయలేవా?" అన్నాడు. అయితే ఆ ఆఫీసరు ఈ మాటలను లెక్కచేయక కూలీ కోసం వెదుకుతున్నాడు. అతని అవస్థను గమనించి విద్యాసాగర్ తానే అతని పెట్టెను మోసు కుంటూ స్టేషన్ బయటకు తెచ్చాడు. విద్యాసాగర్ నిరాడంబర ప్రవర్తన వలన ఆ ఆఫీసరుకు అతడు ఎవరు, ఏమిటి అనే ఆలోచన కలుగలేదు. విద్యాసాగర్‌కు కూలీ డబ్బులు ఇవ్వ డానికి ఆ ఆపీసరు పర్సు తెరిచాడు. విద్యాసాగర్, "అయ్యా! ఈ సేవయే నాకు కూలీ" అంటూ గబగబా వెళ్లిపోయాడు.

ఉపన్యాసం జరిగే చోటుకు చేరుకున్నాడు ఆఫీసరు. వేదిక మీద పూలమాలలతో విద్యాసాగర్‌కు స్వాగతం పలుకుతున్నారు నిర్వాహకులు. ఈ దృశ్యాన్ని చూశాడు ఆఫీసరు. రైల్వే స్టేషన్‌లో తన పెట్టెను మోసిన వ్యక్తియే ఆనాటి ప్రధాన ఉపన్యాకుడని గుర్తించాడు. " అయ్యో! ఇంత గొప్ప వ్యక్తి చేత నేను పెట్టెను మోయించాను" అని బాధపడ్డాడు. తన ప్రవర్తనకు సిగ్గు పడ్డాడు.
విద్యాసాగర్ విద్య ముందు తన చదువు ఏపాటిది? సూర్యుని వంటి విద్యాసాగర్ ఎదుట తాను ఒక మిణుగురు పురుగు లాంటివాడు అని అనుకున్నాడు ఆ ఆఫీసరు. విద్యాసాగర్ సార్థక నామధేయుడు. నిరాడంబరత్వానికి, సేవాభావానికి ఒక ప్రతీక విద్యాసాగర్ జీవితం.

...సశేషం

## సంకీర్తన



**DISTANCE EDUCATION**

A.U. డిస్టెన్స్ ఎడ్యుకేషన్‌లో B.A, B.Com. అడ్మిషన్లు జరుగుచున్నవి మరియు డిగ్రీ రెగ్యులర్‌లో చదివి Discontinued లేదా Fail అయిన సబ్జెక్టులను నవంబర్‌లో పూర్తి చేసుకోవచ్చు. అడ్మిషన్లు చివరి తేది : 24-02-20

90145 48285
78423 53237

**నటీనటులు కావలెను**

ఫిబ్రవరిలో షూటింగ్ జరిగే టెలిఫిల్మ్ & షార్ట్ ఫిల్మ్‌లో నటించేందుకు నూతన నటీనటులు కావలెను. ఆసక్తిగల వారు ఫోటోలతో సంప్రదించగలరు.

72889 19468

**CHANGE OF NAME**

I, DURGA SUDHA (Old Name) W/o DURGA SURY NARAYANA, Residing at 8-92A, DURGA SILK PALACE, MAIN ROAD, GARIVIDI, VIZIANAGARAM, AP changing my name from DURGA SUDHA (OLD Name) to DURGA KUMARI (New Name) W/o DURGA SURYANARAYANA henceforth I am being called as DURGA KUMARI (New Name) for all purposes.

# వైసీపీలోకి బొడ్డు బంగారుబాబు?



పెద్దాపురం : టీడీపీలో సామాన్య కార్యకర్తగా చేరిన బొడ్డు బంగారుబాబు ఆ తరువాత కాలంలో టీడీపీకి పట్టణ పార్టీ అధ్యక్షుడుగాను, సెక్రటరీగాను, స్థానిక ఏరియా హాస్పిటల్ ఛైర్మన్‌గా, పార్టీకి, ప్రజలకు సేవలు అందించారు. ప్రస్తుతం పెద్దాపురం ఏరియా హాస్పిటల్ ఛైర్మన్‌గా ఉన్న బంగారుబాబు వైసీపీలో చేరనున్నట్లు ప్రచారం జరుగుచున్నది. ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రిగా జగన్మోహన్‌రెడ్డి అధికార పగ్గాలు చేపట్టి, అనేక సంక్షేమ పథకాలు అమలు జరపడం, ప్రజలు అధిక సంఖ్యలో వైసీపీ వైపు మొగ్గు చూపడం వలన బంగారు బాబు కూడా వైసీపీ వైపు ఆకర్షించబడినట్లు సమాచారం. త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికలకు, ఎలక్షన్ కమిషన్ పెద్దాపురం మున్సిపాలిటీని బీసీ రిజర్వేషన్‌గా ప్రకటిస్తే, బీసీ సామాజికవర్గం అయిన బంగారుబాబు, మున్సిపల్ ఛైర్మన్‌గా, వైసీపీ తరపున పోటీ చేసే అవకాశాలు ఉన్నాయని అభిమానులు అంటున్నారు.

దీనికి తోడు వైసీపీలో బీసీ అభ్యర్థి ప్రస్తుతం లేకపోవడం, వైసీపీ పట్టణ నాయకులు కూడా బంగారుబాబుని, వైసీపీలోకి ఆహ్వానించడం కూడా జరిగినదని అంటున్నారు. దీనికి తోడు గత కొంతకాలంగా టీడీపీలో, గత మాజీ మున్సిపల్ ఛైర్మన్ తనకు, తన సామాజిక వర్గానికి, పార్టీలో సముచిత స్థానం లేకుండా అణగదొక్కడంతో అసంతృప్తితో ఉన్న బంగారు బాబు వైసీపీలో చేరనున్నట్లు విశ్వసనీయ సమాచారం.

# ఇండీడ్‌తో కాజల్ భాగస్వామ్యం

విశాఖపట్నం : ప్రపంచంలో నెంబర్ వన్ జాబ్‌సైట్‌లలో ఇండీడ్ ఒకటి. ఈ సైట్ ప్రముఖ నటి, మోడల్ కాజల్ అగర్వాల్తో భాగస్వామ్యం చేసుకుంది. ఈ భాగస్వామ్యం ద్వారా ఉద్యోగార్థులకు వారి ఉద్యోగ సంబంధిత ప్రశ్నలను పరిష్కరించడానికి నియామక పరిష్కారాలను కనుగొనడానికి లక్ష్యంగా పెట్టుకుంది. ఇండీడ్ కెరీర్ గైడ్, జాబ్ అలర్ట్స్, మరియు రెజ్యూమెస్ వంటి తదితర ఉద్యోగ అన్వేషకుల అనుభవాలను మెరుగుపరచడంలో సహాయపడనుంది. 'అడ్వాన్స్డ్ సెర్చ్', 'ఇండీడ్ కెరీర్ గైడ్' 'జాబ్ అలర్ట్స్' తదితర వ్యక్తిగత ఉపాధి అవసరాల ఆధారంగా ఉత్తమమైన ఆఫర్లను అందించడం ద్వారా ప్రజలకు ఉద్యోగాలు పొందడానికి సహాయం చేయాలని ఇండీడ్ కోరుకుంటుంది. ఇండీడ్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ శశి కుమార్ మాట్లాడుతూ మా లక్ష్యాన్ని మరింతగా పెంచడానికి కాజల్ అగర్వాల్తో భాగస్వామ్యం కావడం మాకు సంతోషంగా ఉందన్నారు.

# పెద్దాపురంలో టీబీ వారోత్సవాలు



పెద్దాపురం: టిబి వారోత్సవాలలో భాగంగా పెద్దాపురం టౌన్, ఎన్టీఆర్ కాలనీలో బుధవారం డా.ఎన్.సుదీప్తి ఆధ్వర్యంలో టీబీ నివారణ కొరకు స్పూటమ్ క్యాంపు నిర్వహించినారు. ఈ టీబీ లక్షణాలు గూర్చి రెండు వారాలకు మించి జ్వరం, రెండు వారాలకు మించి దగ్గు, మరియు బరువు తగ్గడం, ఆకలి మందగించడం అనే అంటులక్షణాలు వున్న వారు ఉచితంగా ప్రతీ గవర్నమెంట్ ఆసుపత్రి నందు పరీక్షలు చేయించు కోవాలని, టీబీ లక్షణం ఉన్నట్లు అయితే ఉచితంగా పేషెంటుకు డాట్స్ పద్ధతిలో మందులు వాడబడును అని డా.బి.రంబాబునాయక్ టీబీ కొరకు మాట్లాడారు. ఈ టీబీ స్పూటమ్ క్యాంపుకు హాజరయిన వారిలో డా.ఎన్.సుదీప్తి మాట్లాడుతూ ప్రతీ టీబీ పేషెంట్‌కు టీబీ మందులు వాడుతున్న కాలంలో ప్రతినెల రూ.500లు అకౌంట్‌లో వేస్తారని తెలియజేశారు. హాజరైన వారిలో టీబీ సూపర్‌వైజర్ ఎన్.వి.రమణ, టీబీ హెచ్‌వి.ఎన్.రామకృష్ణ, ఆశలు హాజరైనారు.

# పవన్ కళ్యాణ్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్యే క్షమాపణ చెప్పాలి



మాట్లాడుతున్న సూర్యచంద్ర

నాతవరం : జనసేన అధినేత పవన్‌కళ్యాణ్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వైసిపి ఎమ్మెల్యే జోగిరమేష్ తక్షణమే క్షమాపణ చెప్పాలని నర్సీపట్నం నియోజకవర్గ జనసేన నాయకులు రాజాన వీరసూర్యచంద్ర డిమాండ్ చేశారు. బుధవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. వైసిపి ఎమ్మెల్యే జోగిరమేష్ తీరు చూస్తుంటే మనం ఇలా ప్రజా ప్రతినిధులను ఎన్నుకున్నామో అర్థమౌతుందన్నారు. ప్రజాప్రతినిధులు అంటే ప్రజల సమస్యలపై ప్రజాసంక్షేమంపై దృష్టిసారించాలే కాన వైసిపి ఎమ్మెల్యేలు మాట్లాడే భాష కాని ప్రవర్తించే తీరు కాని చూస్తుంటే అసహ్యం కలుగుతుందన్నారు. ఇప్పటికైనా మీ ఎమ్మెల్యేలు, మీ స్థానిక నాయకులు ఇతర పార్టీలపై అనుచిత వ్యాఖ్యలు మానుకోవాలని డిమాండ్ చేశారు. మీకు ప్రజలు బలమైన మెజార్టీ ఇచ్చారని, కాబట్టి బలంగా పని చేసి ప్రజలు మన్ననలు పొందాలని, అంతేకాక జనసేన అధినేతపై కానీ మా జనసైనికులపై కానీ అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని డిమాండ్ చేశారు. నాతవరం మండల రెవెన్యూ సిబ్బంది పట్ల వ్యవహరించిన తీరు సరైంది కాదన్నారు. నాతవరం, గొలుగొండ, మాకవరపాలెం, నర్సీపట్నం మండల రెవెన్యూ కార్యాలయాల్లో స్థానిక వైసిపి నాయకులు అధికారులతో వ్యవహరిస్తున్న తీరు వర్ణణాతీతమన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మేము కులం చూడం, మతం చూడం, ప్రాంతం చూడం, పార్టీ చూడం అని పదేపదే చెబుతేంట స్థానిక నాయకులు మాత్రం మా వైసిపి వారికే అన్ని పథకాలు వర్తింపజేయాలని స్థానిక అధికారులపై ఒత్తిడి తెస్తున్నారన్నారు. నిజమైన లబ్ధిదారులను పక్కన పెడుతున్నారన్నారు. అనర్హులకు అందలం ఎక్కిస్తున్నారని ఆరోపించారు. ఈ దోరణి మార్చుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం గ్రామీణ అధ్యక్షులు వూడి కళ్యాణ్‌చక్రవర్తి, నర్సీపట్నం టౌన్ అధ్యక్షులు అద్దేపల్లి గణేష్, గొలుగొండ మండల అధ్యక్షులు ముప్పిన రామకృషక్ణ, ఎస్సీసెల్ అధ్యక్షులు పినపోతల పోతురాజు, అన్నెం హరీష్, చెల్లూరి గుణశేఖర్‌లు పాల్గొన్నారు.

**IN THE HONOURABLE COURT OF THE XI ADDITIONAL DISTRICT JUDGE AT VISAKHAPATNAM**

**CMA 58/2018**

**Between:**
**Polavarapu Srinivasa Rao ...Petitioner**
**And:**
**Reddy Rajeswari & Others ...Respondents**

**NOTICE**

**To**
**R2: Simma Lakshmi, W/o.late Eswara Rao, D.No.6-9-10/1, Peethalavari Street, Chinnawaltair, Visakhapatnam.**
**R3: Simma Kishore, S/o.late Eswara Rao, D.No.6-9-10/1, Peethalavari Street, Chinnawaltair, Visakhapatnam.**
**R4 : Simma Kiran Kumar, S/o.late Eswara Rao, D.No.6-9-10/1, Peethalavari Street, Chinnawaltair, Visakhapatnam.**
**R5 : Reddy Sunitha D/o.late Eswara Rao, D.No.6-9-10/1, Peethalavari Street, Chinnawaltair, Visakhapatnam.**
**R6 : Simma Anitha, D/o.late Eswara Rao, D.No.6-9-10/1, Peethalavari Street, Chinnawaltair, Visakhapatnam.**

Please take notice that the above named petitioner has instituted the above case against you and the same stands posted to **17-03-2020** for your appearance, on that day at **10-30 A.M.** you should appear before the aforesaid Honourable Court either in person or through an Advocate without fail, else the matter will be determined in your absence, ex-parte.

**Madina Dorayya**
**Advocate**
**Visakhapatnam.**
**Cell :78420 48647**

**IN THE HONOURABLE COURT OF THE VI ADDITIONAL SENIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM**

**EA 247/2019 in EP 16/2012 in O.S.716/2008**

**Between:**
**Polisetti Malleswara Rao ...Petitioner/Dhr**
**And:**
**Mahapatruni Ramayyamma & Others ...Respondents/Jdr's**

**NOTICE**

**To**
**R1: Mahapatruni Ramayyamma (Died)**
**R2: Mahapatruni Kondala Rao, S/o.late Ramu, D.No.26-8-113/1, Medhara Road, Visakhapatnam.**
**R3: M.Trinadha Rao, S/o.late Ramu, D.No.26-8-113/1, Medhara Road, Visakhapatnam.**
**R4: M.Rama Chinna Rao, S/o.late Ramu, D.No.26-8-113/1, Medhara Road, Visakhapatnam.**

Please take notice that the above named petitioner/ Dhr Plaintiff has instituted the above case against you and the same stands posted to **27-02-2020** for your appearance, on that day at **10-30 A.M.** you should appear before the aforesaid Honourable Court either in person or through an Advocate without fail, else the matter will be determined in your absence, ex-parte.

**Pukkalla Nagaraju**
**Advocate**
**Visakhapatnam.**
**Cell :91820 89446.**

## కొత్తవలస ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు

# సృజనాత్మక అవగాహన కార్యక్రమం



అనంతగిరి : అనంతగిరి మండలం కొత్త వలస గ్రామం నందుగల ప్రభుత్వ ఆశ్రమగిరిజన సంక్షేమ బాలుర పాఠశాలలో తె19 ,2 ,20 తేదీన డిపార్ట్మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ భారత ప్రభుత్వం వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు వివిధ సృజనాత్మక అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసియున్నారు ఈ కార్యక్రమంలో ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఏరోనాటికల్ ఇంజనీరింగ్ సంస్థకు చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్లు ఏ.శ్రీకాంత్, రవీందర్, స్కూల్ అవేర్ నెస్ ప్రో గ్రాం షగిరిజన తెలుగువారి కేటగిరి అండర్ ఐసిపిఎస్ ప్రోగ్రాం ఆఫ్ డియస్‌టి లో భాగంగా విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మక ఆలోచనలను వెలికి తీసి సామాజిక సాంకేతిక విలువలు పెంపొందే విధంగా వారి సంస్థ గిరిజన విద్యార్థులను ప్రోత్సహిస్తుందని వారు తెలియజేశారు. నిజ జీవితంలో మనకు ఎదురయ్యే కొన్ని సమస్యలను ఆలోచించి మంచి ఆవిష్కరణల ద్వారా వాటిని పరిష్కరించవచ్చని విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానము పెంపొందే విధంగా అవగాహన కల్పించి ఉన్నారు విద్యార్థులకు సెన్సార్ బోర్డు ద్వారా ముందస్తు జాగ్రత్త అలారం ద్వారా కొన్ని సమస్యలను పరిష్కరించవచ్చని మనకు లెపెట్టకుండానే విద్యార్థులు యొక్క హాజరు నమోదు చేయవచ్చునని తెలియజేసే సెన్సార్ బోర్డును పాఠశాలకు అందజేసియన్నారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయులు కొంగర భాస్కరరావు సైన్స్ ఉపాధ్యాయుడు, వి,భాస్కర్‌రావు, సీనియర్ ఉపాధ్యాయులు వివేక్, పి.సోమర, డి, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 20వతేదీన ద్యాదశ జ్యోతిర్లింగాల దివ్య దర్శనం



భీమునిపట్నం: స్థానిక గ్రంధాలయం ప్రక్కన,బీచ్ రోడ్డులో బ్రహ్మకుమారీ ఈశ్వరీ కేంద్రం ఆధ్వర్యంలో ద్వాదశ జ్యోతిర్లింగాల దివ్య దర్శనం కార్య క్రమం నిర్వహించనున్నట్లు బ్రహ్మ కుమారీ వేణి చెప్పారు. స్థానిక విలేకరులతో బుధవారం బ్రహ్మ కుమారీ కేంద్రంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మనస్సు నిర్మలంగా ఉండాలంటే పరమశివుడు ను మనస్సులో ప్రార్థించాలని అన్నారు. శివరాత్రి నాడు చాలా మంది ఉపవాసం, జాగరణ చేస్తుంటారనీ చెప్పారు. . మనశ్శాంతి కోసం శివరాత్రి పండుగ ను పురస్కరించుకుని ఈ నెల 20వతేదీ రాత్రి 7గంటలకు ఈ కార్యక్రమం మొదలయి 22న మధ్యాహ్నం 3వరకూ 3రోజుల పాటు ఈ కార్యక్రమం జరగనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రతీ ఒక్కరూ పాల్గొనాలనీ ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మ కుమారీ లలిత, సునీత, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 23న ఇండియన్ మ్యూజిక్ అవార్డ్స్ నైట్




విశాఖ :విశాఖ సిటీఇంద్రజాల చరిత్రలో మొట్టమొదటి సారిగా ఇండియన్ మ్యూజిక్ అవార్డ్స్ నైట్ కార్యక్రమాన్ని ఈ నెల 23న కళాభారతి ఆడిటోరియంలో నిర్వహించనున్నట్లుఆస్కార్ ఆఫ్ మ్యాజిక్ అవార్డు గ్రహీత డాక్టర్ బి ఎస్.రెడ్డి వెల్లడించారు. బుధ వారం విజెఎఫ్‌లో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లా డుతూ ఆనంద్‌కు స్వర్ణ పుష్పా భిషేకం 10 మంది శిష్యులకు జాతీయ పురస్కారాలు ఈ కార్యక్రమంలో అందించనున్నట్లు తెలిపారు. ఈ వేడుకకు ఇండియన్ బ్రదర్ హుడ్ ఆఫ్ మ్యాజిక్ న్యూఢిల్లీ అధ్యక్షులు అశోక్ ప్రత్యేక అతిథిగా హాజరవుతారన్నారునగర ప్రజలు అందరూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా ఆయన కోరారు. ఈ సమావేశంలో...

బాదంగీర్ సాయి, ప్రముఖ మెజీషియన్లు కె. విజయ్ కుమార్, అమర్నాథ్, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## రిజర్వేషన్లపై కేంద్రం, డీ పట్టా భూములపై

# రాష్ట్రం దుష్టపాలనపై పోరాటాలే శరణ్యం

- డిహెచ్‌పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బూసి వెంకటరావు పిలుపు
- అల్లూరి పార్కులో డిహెచ్‌పిఎస్ గొలుగొండ మండల మహాసభ




మాట్లాడుతున్న డిహెచ్‌పిఎస్ జిల్లా కార్యదర్శి బూసి వెంకటరావు

గొలుగొండ : దళిత ద్రోహులుగా మారిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఎస్సీ, ఎస్టీ, బిసలు ఐక్యంగా పోరాటాలకు సిద్ధం కావాలని డిహెచ్‌పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ బూసి వెంకటరావు పిలుపునిచ్చారు. బుధవారం కేడిపేటలో అల్లూరి పార్కులో డిహెచ్‌పిఎస్ గొలుగొండ మండల మహాసభ మాజీ ఎంపిపి బివి.రమణ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగాన్ని గౌరవించని, దళితులతో పరిహసమాడుతూ దళితుల ఆత్మగౌరవాన్ని కించపరిచే కేంద్రం దళిత ద్రోహిగా మారడం సమాజానికి చాలా ప్రమాదమన్నారు. మత చాందసవాద పార్టీగా బిజెపిని చూసి అందరూ భయపడుతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కేవలం దళితుల డి పట్టా భూములనే లాక్కొనే రాబందులా తయారైందన్నారు. దళితులను ఇంతగా అవమానించే హీనపర్చిన ప్రభుత్వాన్ని గతంలో ఎన్నడూ చూడలేదన్నారు. ఇప్పటికే అనేక మండలాల్లో ధర్నాలు చేసినా దున్నపోతుపై వర్షం కురిసిన చందంగా రాష్ట్ర ప్రభుత్వం తయారైందన్నారు.

ఆ గెలవడం కోసం దళితులను, రాజ్యాంగాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వాడుకున్నాయని ఆరోపించారు. అనంతరం ఎస్సీ యువతీ యువకులు సమక్షంలో మండల నాయకులు ఎన్నిక జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వి.శివప్రకాష్, అసోసియేట్ అధ్యక్షులు రాజుబాబు, సిటీ అధ్యక్షులు గుడాల రాంబాబు, డిహెచ్‌పిఎస్ నాయకులు బి.సుబ్బలక్ష్మీ, ఎం.అప్పలరాజు, యాదగిరి దాసు, నాగేశ్వరరావు, పి.లోవరాజు, రాధాకృష్ణ, ఏఐఎంఎస్ నాయకులు, సామాజిక హక్కుల వేదిక నాయకులు ఎం.రామునాయుడు, మేకా సత్యనారాయణ, జి.గురుబాబు తదితరులు పాల్గొన్నారు.

# టిఎస్సార్ ఆధ్వర్యంలో మహాశివరాత్రి ఉత్సవం

## ఆర్‌కె బీచ్ వద్ద ఘనంగా ఏర్పాట్లు

విశాఖపట్నం: రాజ్యసభ సభ్యులు టి.సుబ్బరామిరెడ్డి ఆధ్వర్యంలో విశాఖలోని రామకృష్ణా బీచ్ వద్ద మహా శివరాత్రి ఉత్సవం ఘనంగా జరగనుంది. ఈనెల 21 (శుక్రవారం) ఉదయం 8 గంటలకు ప్రారంభం కానున్న ఈ ఉత్సవంలో కోటి శివ లింగాలకు మహా కుంభాభిషేకం నిర్వహిస్తారు. టి.సుబ్బరామిరెడ్డి ఉత్సవంలో పాల్గొని ప్రజలచే అభిషేకం చేయిస్తారు. కనులపండువగా జరిగే ఈ ఉత్సవానికి సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు టిఎస్సార్ తెలిపారు. సాయంత్రం జరిగే ఆధ్యాత్మిక సభలో విశాఖ శారదాపీఠం పీఠాధిపతి శ్రీ స్వరూపా నందేంద్ర సరస్వతి స్వామి ఆశీర్వచనాలతో శ్రీ స్వాత్మానందేంద్ర సరస్వతి స్వామికి సత్కారం జరగనుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి కె.నారాయణ స్వామి, ఎంపీ వి.విజయసాయిరెడ్డి, మంత్రులు బొత్స సత్యన్నా రాయణ, ముత్తంశెట్టి శ్రీనివాసరావు, టీటీడీ ఛైర్మన్ వై.వి.సుబ్బా రెడ్డి, ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, విఎంఆర్‌డిఎ ఛైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాసరావులు హాజరవుతున్నారు. ఎంపీ టి.సుబ్బరామిరెడ్డి అధ్యక్షతన జరిగే ఈ కార్యక్రమానికి గౌరవ అతిథులుగా ప్రఖ్యాత సినీ నటులు ఎం.మోహన్‌బాబు, ఎం.మురళీమోహన్, డాక్టర్ కె.బ్రహ్మానందంతో పాటు ప్రఖ్యాత సినీ గాయని పి.సుశీల, సినీ తారలు జమున, వాణిశ్రీ, శారద, మీనా, కవితలు హాజరవుతున్నారు. సీనియర్ న్యాయవాది ఎస్.ఎస్.ప్రసాద్, నొవెటెల్ హోటల్స్ ఛైర్మన్ వి.ప్రభుకిషోర్, ఎన్.టివి ఛైర్మన్ డా.టి.నరేంద్ర చౌదరి, టి.రమాదేవి చౌదరి, ప్రత్యేక ఆహ్వానితులుగా మాజీ శాసనసభ్యులు టి.గురుమూర్తిరెడ్డి, బెంగళూరు టిఎస్సార్ లలితా కళాపరిషత్ అధ్యక్షులు డా.ఎ.రాధాకృష్ణరాజు, వైసీపీ నాయకులు బెహరా భాస్కరరావు, మంత్రి రాజశేఖర్, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు పేడాడ రమణికుమారి, విశాఖ ఎయిర్‌పోర్టు డైరెక్టర్ ఎం.రాజ్‌కిషోర్‌లు హాజరుకానున్నారు. కార్యక్రమంలో విజయనగర వైభవం, శ్రీరామ పట్టాభిషేకం, నృత్య రూపకాలు, శాస్త్రీయ నృత్యం, భక్తిగీతాల ఆలాపన జరగనుంది.

# బాల్యవివాహాలపై అవగాహన కార్యక్రమం



యానాం : చైల్డ్ లైన్ యానాం ఆధ్వర్యంలో బుధవారం అగ్రహారం ఫిషర్ మాన్ పేట గ్రామ పెద్దలకు బాల్యవివాహాలు వాటివలన వచ్చే అనర్ధాలు, బాల్యవివాహాలు నిషేధ చట్టం 2006 గురించి , శిక్షలు, గురించి కో. ఆర్డినటర్ ఎన్. ప్రియాంక ట్రైనింగ్ ప్రోగ్రాం ఏర్పాటు చేయడం జరిగింది ఇందు ఆమె మాట్లాడుతూ బాల్యవివహాలు అనగా అమ్మాయికి 18 సం అబ్బాయికి 21సం నిండకుండా వివాహాలు చేయడాన్ని బాల్యవివాహం అని అంటారు ఈ వివాహాలు వలన బాలలు యొక్క హక్కులకు, స్వేచ్ఛకు భంగం వాటిలాడమే కాకుండా మానసిక, శారీరిక ఆరోగ్య సమస్యలు అనగా చిన్న వయస్సులో వివాహాలు వలన అమ్మాయిలు యొక్క శారీరిక మానసిక పరిపక్వత చెందకపోవడం వలన అదేసమయంలో గర్భం దాల్చడం గర్భ సంచి బలహీనంగా ఉండటం వలన పుట్టబోయే శిశువు అనారోగ్యంతో పుట్టడం ప్రసవ సమయాల్లో మతశిశు మరణాలు సంభవిచడం జరుగుతుంది ఈయొక్క వివాహాలను ప్రభుత్వం నిషేధించి ఈ వివాహాలు హరికట్టడానికి "బాల్యవివహాలు నిషేధా చట్టం 2006"ప్రవేశపెట్టింది ఈ చట్టప్రకారం ఎవరైనా బాల్యవివహాలు చేసిన వాటిని ప్రోత్సహించిన ప్రతివారికీ అనగా గ్రామ పెద్దలు, వివాహం చేసిన వారికి అది బాల్యవివహం అని రుజువైతే 2 సం జైలు,లక్ష రూపాయలు జరిమానం విధించడం జరుగుతున్నది. కావున ఇలాంటి వివాహాలు అరికట్టడానికి ప్రభుత్వం అనేక రకాలుగా ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఎక్కడైనా ఎలాంటి వివాహాలు జరుగుతున్నట్లు తెలిస్తే వెంటనే చైల్డ్ లైన్ 1098 కి సమాచారం అందించాలని వారికి వివరించడం జరిగింది ఇందు స్కూల్ హెచ్‌ఎం బాబ్జీ, టీచర్ విజయలక్ష్మి, గ్రామపెద్దలు చింతా శ్రీనివాస్, కర్రీ చిన్న వెంకటేశ్వర్లు కొల్లు వీరరాజు, చైల్డ్ లైన్ సిబ్బంది శ్రీదేవి పాల్గొవడం జరిగింది.

## అత్యాధునిక ఇంటెల్లి కంట్రోల్ టెక్నాలజీ కలిగిన

# సరికొత్త జెసీబీ 205 ఎన్‌ఎక్స్‌టి ఆవిష్కరణ



విశాఖపట్నం : జెసిబి వారి సరికొత్త ఇంటెల్లి కంట్రోల్ టెక్నాలజీ కలిగిన లెవెల్ ఎక్కవేటర్‌ను వరుణ్ జెసిబి గాజువాక షోరూంలో ఆవిష్కరించబడినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా జెసిబి కంపెనీ నేషనల్ హెడ్ అలోక్ ఝూ, మహబూబ్ ఖాన్, నిశ్చల్, రామసుబ్రమనియన్, వరుణ్ గ్రూప్ ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ వినోద్ కుమార్, జనరల్ మేనేజర్ వెంకటేష్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా వినోద్ కుమార్ మాట్లాడుతూ, JCB 205 NXT లెవెల్ ఎక్సకవేటర్ లో వినూత్నమైన సుగుణాలు పొందుపరిచారు. అధిక ఇంధన ఆదా మరియు తక్కువ నిర్వహణ ఖర్చు వంటివి దృష్టిలో పెట్టుకుని దీనిని తయారుచేసారు. నెక్స్ట లెవెల్ ఫ్యూయల్ ఎఫిషియన్సీ కలిగిన ఇకో హైడ్రాలిక్స్, 3 పవర్ మోడ్స్, 32% అదనపు ఇంధన సామర్థ్యం , నెక్స్ట లెవెల్ ఆఫ్ ఇంటెలిజెన్స్ కలిగిన ఈ శ్రేణిలోనే మొట్టమొదటి మరియు పెద్ద ఇన్ఫర్మేటివ్ డిజిటల్ క్లస్టర్ డిస్ ప్లే, 7 ఇంచ్ ఎల్ సిడి స్క్రీన్, ఆటో స్టాప్, తేదీ సమయం సమాచారం.

ఎకానమీ మరియు స్టాండర్డ్ మోడ్, పరిసరాల ఉష్ణోగ్రతా సమాచారం, డిజిటల్ స్పీడో మీటర్, ట్రిప్ అవర్ మీటర్, స్మూత్ గేర్ షిఫ్ట్, కొత్త మెరుగైన సీట్, బ్లూటూత్ స్టీరియో మరియు టెలీఫోనీ, అడ్వాన్స్ లైవ్ లింక్ వంటి అధునాతన సుగుణాలు ఇందులో పొందుపరిచారు.

ఈ కార్యక్రమంలో జెసిబి సిబ్బంది మరియు కస్టమర్లు పాల్గొన్నారు.

# వైసీపీ గూటికి 'మలసాల'



అనకాపల్లి : త్వరలో వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీలో చేరనున్నట్లు మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ మలసాల కిషోర్ తెలిపారు. స్థానిక విజయారెసిడెన్సీలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమా వేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి, అనకాపల్లి నియోజకవర్గంలో గుడివాడ అమర్‌నాథ్ చేపడుతున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాల అభివృద్ధి చూసి ఆకర్షితుడినై వైసీపీలోకి చేరినట్లు సిద్ధమైనట్లు తెలిపారు. ఈనెలాకరునాటికి చేరిక ఉంటుందన్నారు. అభిమానులతో సంప్రదింపులు జరుపుతున్నామన్నారు. ఇప్పటికే తన అనుచరులు అందరూ వైసీపీలోకి వెళ్లేందుకు మద్దతు ప్రకటించారన్నారు. అవినీతి రహిత పాలన సంక్షేమం తనను ఆకట్టుకున్నాయన్నారు. అందులో భాగంగానే ఆ పార్టీలోకి చేరాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ, అనుచరునిగా ఉన్న కిషోర్ నిర్ణయంతో కశింకోట మండలంలో ఈ ప్రకటన సంచల నాత్మకంగా మారింది. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హాయంలో మండలాన్ని ఎంతో అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. అప్పటి నుండి కార్యకర్తలకు ఓటు అడిగే ధైర్యం కలిగిందన్నారు. ఆయన ఆశయ సాధనకోసం పనిచేస్తామన్నారు. కాంగ్రెస్‌వాదిగా రాజకీయంలోకి అడుగుపెట్టిన తాను వైఎస్ రాజశేఖర్ రెడ్డికి అభిమానిగా మారారన్నారు. వైఎస్ పాలన రాష్ట్ర చరిత్రలో స్వర్ణ యుగం అన్నారు. ఆయన ప్రవేశ పెట్టిన ప్రజాసంక్షేమ పధకాలు పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయాయన్నారు. కార్యకర్త లకు విలువ, హోదా కల్పించిన నేత వైఎస్‌అన్నారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అన్న జగన్మోహన్‌రెడ్డి అన్న తనకు ఎంతో ఇష్టమని పేర్కొన్నారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి దివగంతులయ్యాక జగన్మో హన్‌రెడ్డి చేపట్టిన ఓదార్పు యాత్రలో ఆయన వెంట అడుగువేసానని అన్నారు. వైఎస్ మరణాంతరం ఆయన జ్ఞాపకంగా ఎవస్‌పేట గ్రామంలో వైఎస్ విగ్రహాన్ని నెలకొల్పి ఆయనపేరుతో ప్రతీ ఏటా తీర్ధం నిర్వహిస్తున్నా మన్నారు. పార్టీకి కష్టపడి పనిచేస్తే ఆ పార్టీయే సరైన గుర్తింపు ఇస్తుందన్నారు. వైసీపీలో చేరి రానున్న స్థానిక ఎన్నికలలో ఎంపీపీ, జెడ్పీటీసీ సర్పంచ్‌లు అన్ని స్థానాలను గెలిపించి అమర్‌కు బహుమతిగా ఇస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కలిగంట్ల సింహాద్రిరావు, కొట్టి సత్తిబాబు, పందల ఎల్లయ్యానాయుడు, కరక పోలినాయుడు, ఒమ్మి గంగునాయుడు, బలిజ ముసిలినాయుడు, బొట్టా రాజారాం, ఎర్రయ్యశెట్టి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# కార్యదర్శిపై చర్యలు తీసుకోండి మహాప్రభో !

## కార్యదర్శిపై అధికార్లకు ఫిర్యాదు చేసిన అచ్చిబాబు



పరవాడ : పరవాడ మండలము ముత్యాలమ్మపాలెం గ్రామ కార్యదర్శీ పంచాయితి కార్యలయానికి సకాలంలో రావడములేదు అని ముత్యాలమ్మపాలెం పంచాయితీ దిబ్బపాలెం గ్రామానికి చెందిన బొంది అచ్చిబాబు బుదవారము ఎమ్ పిడిఒ కార్యాలయంలో గల జూనియర్ అసిస్టెంట్ ఫణికుమార్ కు పిర్యాదుచేసారు.

ఉన్నతాధికారులు స్పందించి గ్రామకార్యదర్శిపై సమగ్ర విచారణచేసి కఠిన చర్యలుతీసుకోవాలనీ ఈసందర్భంగా అయన కోరారు.

# అరకులోయ నియోజకవర్గంలో చాలా స్పెషల్‌గా అనిపించే అనుభవాలు



డుంబ్రిగుడ చాపరాయి వాటర్‌ఫాల్



బొర్రా గుహలు



పద్మాపురం గార్డెన్

అనంతగిరి : ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ఓ అద్భుతమైన స్వర్గధామం అరకు వ్యాలీ. సుందరమైన పర్యాటక నగరం విశాఖపట్నం నుంచి 114 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ పర్వత ప్రాంతం ఎన్నో గొప్ప పర్యాటక ఆకర్షణలు కలిగి ఉంది. ఎత్తైన కొండలపైకి ఘాట్ రోడ్డు ద్వారా ప్రయాణం గొప్ప ఉత్తేజాన్ని నింపుతుంది. రైలు మార్గంలో కూడా ఇక్కడికి చేరుకోవచ్చు. పర్యాటకుల సౌకర్యాన్ని బట్టి ఈ రెండు ప్రయాణ మార్గాల్లో ఏదైనా ఎంపిక చేసుకోవచ్చు. గొప్ప సంస్క ృతి, వారసత్వంతో ఆకట్టుకునే ఈ ప్రదేశంలో టూరిస్టులు అన్వేషించదగ్గ ప్రదేశాలు ఎన్నో ఉన్నాయి. అలాగే పర్యాటక ప్రపంచానికి దూరంగా, అన్వేషించబడని ప్రదేశాలు కూడా కొన్ని ఉన్నాయి. కానీ ఆయా ప్రాంతాలకు ప్రయాణం అంత సులభం కాదు. కాబట్టి టూరిస్టులు తమకు అందు బాటులో ఉండే ప్రదేశాలను చుట్టి వచ్చేందుకు అధిక ప్రాధాన్యత ఇస్తారు.

### ప్రకృతి ప్రేమికులకు స్వర్గధామం :

అరకులోయ అందాలను చూసిన పర్యాటకులు ఎవరైనా ఆశ్చర్య పడకుండా ఉండలేరు. ఎందుకంటే ఇలాంటి ప్రదేశాలు, వాతావరణం దేశంలో చాలా అరుదుగా ఉంటాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అత్యంత పర్యాటక ఆకర్షణ గల పర్వత ప్రాంతాల్లో అరకు ప్రముఖ మైనది. బిజీ ప్రపంచానికి దూరంగా పచ్చని అడవులు, ఆహ్లాదకరమైన వాతావరణంలో మీ మనస్సుకు ఎంతో సాంత్వన చేకూరుతుంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రజలు వింటర్ సీజన్ లో ఈ ప్రాంతాన్ని సందర్శించేందుకు ఎక్కువ ఆసక్తి చూపిస్తారు. మంచు కురిసే వేళలో అరకు అందాలను చూడడం ఎంతో ప్రత్యేకం. ముఖ్యంగా డిసెంబర్ నుంచి ఫిబ్రవరి మధ్య పర్యాటక తాకిడి ఇక్కడ అధికంగా ఉంటుంది. అనేక సాహస కృత్యాలు, ట్రెక్కింగ్, కేవింగ్, సైట్ సీయింగ్ వంటివి టూరిస్టులు ఇక్కడ ఆనందిస్తుంటారు. అయితే వీటిలో పర్యాటక ప్రాధాన్యత అధికంగా ఉండే కొన్ని ప్రదేశాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం రండి.

### పద్మాపురం బొటానికల్ గార్డెన్స్... దాని వెనుక కథ :

ఇక్కడ మీరు అనేక రకాల అరుదైన వ ృక్షాలను, పూలను చూడవచ్చు. ఇవి ప్రతి చోటా మీకు కనిపించకపోవచ్చు. అరకులో అత్యంత పర్యాటక ఆకర్షణ కలిగిన ప్రదేశాల్లో ఇది ఒకటి. ఇక్కడ మరో ఆసక్తికర విషయం ఏమిటంటే రెండవ ప్రపంచ యుద్ధం సమయంలో సైనికుల ఆహారం కొరకు కావాల్సిన కూరగాయలను ఇక్కడి నుంచి పంపారు. ఆ తరువాతి కాలంలో ఈ ప్రాంతం బొటానికల్ గార్డెన్ గా మార్పు చెందింది. ఇందులో పర్యటిం చేందుకు వీలుగా చిన్న చిన్న బోగీలతో కూడిన ఒక వాహనం అందుబాటులో ఉంటుంది. ఈ ఉద్యానవనంలో అందమైన ట్రీ హట్స్ ను కూడా మీరు చూడవచ్చు.

### బొర్రా గుహల అన్వేషణ :

బొర్రా గుహలను సందర్శించ కుండా మీ అరకు పర్యటన పూర్తి కాదు. ఇవి ప్రకృతి తీర్చిదిద్దిన నిర్మాణ అద్భుతం అని చెబు తారు. భారతదేశంలోనే పొడవైన, లోతైన గుహలుగా ఇవి రికార్డును సొంతం చేసు కున్నాయి. పర్యాటకుల సందర్శ నకు వీలుగా ఈ గుహలో కొన్ని హలోజెన్ దీపాలతో లైటింగ్ ను ఏర్పాటు చేశారు. ఈ వెలుగుల్లో బొర్రా గుహలను అన్వేషించడం ఎంతో అద్భుతంగా అనిపిస్తుంది. దాదాపు 150 మిలియన్ సంవత్సరాల వయస్సు కలిగిన ఈ గుహల కింద ఓ నది ప్రవహిస్తూ ఉంటుంది. ఈ గుహల్లో ఒక ప్రాచీన శివాలయం కూడా ఉంది. చూపరులకు కనువిందు చేస్తుంది.

### కాఫీ మ్యూజియం సందర్శన :

కాఫీను ఇష్టపడే ప్రతి ఒక్కరూ ఈ ప్రదేశాన్ని తప్పకుండా సందర్శించాలి. ఇది ఈ ప్రదేశం గురించి ఎంత మాత్రం అతిశయోక్తి కలిగించే ప్రకటన కాదు. అరకు వ్యాలీ కాఫీ హౌస్ లోపల ఉన్న ఈ కాఫీ మ్యూజియంలో కాఫీను వివిధ దశల్లో ఎలా ప్రాసెసింగ్ చేస్తారో తెలుసుకోవచ్చు. దేశంలోనే అరకు కాఫీ ఎంతో ప్రసిద్ధి చెందింది. ఇక్కడి నుంచి కాఫీ విదేశాలకు కూడా ఎగుమతి అవుతుంటుంది. చారిత్రక ఆధారాల ప్రకారం తూర్పు కనుమలకు కాఫీను మొదట అరకు ద్వారా పరిచయం చేసినట్లు తెలుస్తుంది. అరకు కాఫీ మ్యూజియంతో పాటు ఇక్కడ కాఫీ తోటలను కూడా మీరు సందర్శించవచ్చు. టూరిస్టులు తాము తిరిగి వెళ్లేటప్పుడు ఈ ప్రాంతం నుంచి కాఫీను తప్పకుండా కొనుగోలు చేసి తీసుకువెళ్తుంటారు.

### డుంబ్రిగుడ జలపాతాలకు పిక్నిక్

అరకు అన్వేషణలో భాగంగా మీరు సందర్శించాల్సిన మరో అద్భుతమైన ప్రదేశం డుంబ్రిగుడ జలపాతాలు. ఇక్కడికి మీ స్నేహితులు, కుటుంబంతో మంచి పిక్నిక్ కు వెళ్లవచ్చు. నిరంతరం ప్రవహించే జలపాతాల హొయలు, అద్భుతమైన ప్రక ృతి ద ృశ్యాలు, చల్లని తాజా గాలులు మీ బుద్ధిని, ఆత్మను ఉత్తేజపరుస్తాయి. సహజసిద్ధ రాతి నిర్మాణా లను ఇక్కడ మీరు చూడవచ్చు. ఈ జలపాతం వద్ద టూరిస్టులు హాయిగా స్నానం చేయవచ్చు. కానీ స్నానం చేసేటప్పుడు కాస్త జాగ్రత్త అవసరం. ఎందుకంటే ఇక్కడ నీరు ప్రవహించే రాళ్లు జారుతూ ఉంటాయి.

## ఘనంగా భీమిలిలో మహాశివరాత్రి ఏర్పాట్లు

భీమునిపట్నం: స్థానిక కాళ్ల వీధి నాగవంశ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 21 శుక్రవారం మహాశివరాత్రి సందర్భంగా ఆ రోజు రాత్రి 9 గంటలకు మహా శివరాత్రి జాగరణ మహోత్సవం నిర్వహించనున్నామని నాగవంశ సంక్షేమ సంఘం కార్యనిర్వాహకులు సంకురుభుక్త.జోగారావు, మొకర.పైడి సూర్యనారాయణ రాజులు తెలిపారు. ఆ రోజు సాయంత్రం పిల్లలకు,యువతీ యువకులకు ఆటలు పోటీలు క్విజ్ అంత్యాక్షరి, మ్యూజికల్ చైర్, పోటీలు నిర్వహిస్తున్నామని. ఈ పోటీల్లో విజేతలకు వేదిక వద్ద బహుమతులు అందజేస్తామని తెలియజేశారు.

## ఏలీమ్ ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులను తనికీ చేసిన స్టేట్ కమిటీ




అమలాపురం: అమలాపురం రూరల్ మండలం గున్నేపల్లి అగ్రహారం ఏలీమ్ ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థుల స్పెషల్ క్యాంపు ప్రోగ్రాం నాల్గవ రోజులో భాగంగా ఎన్‌ఎస్‌ఎస్ ఆంధ్రప్రదేశ్ స్టేట్ కమిటీ, నన్నయ్య యూనివర్సిటీ రాష్ట్ర కమిటీ గున్నేపల్లి అగ్రహారానికి చేరుకొని ఆ గ్రామంలో ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు చేస్తున్న కార్యక్రమాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్టేట్ కమిటీ ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు చేస్తున్న పనులు, డోర్ టు డోర్ కరోనా వైరస్ గురించి, ప్లాస్టిక్, నీటి తక్కువగా వాడాలని గ్రామ ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి , రెవిన్యూ విఆర్‌ఎ, పెద్దిరెడ్డి వెంకటేశ్వరరావు, కళాశాల ప్రిన్సిపాల్ ఎం రాంబాబు, ఎన్‌ఎస్‌ఎస్ పిఓ ఎం శ్రీనివాస్, ఎన్‌ఎస్‌ఎస్ పిఓ సిహెచ్‌ఎస్ రెడ్డి, కళాశాల సిబ్బంది, పి వీర్రాజు, ఇ సుబ్రహ్మణ్యం, కె వెంకట్, కళాశాల విద్యార్థులు ఉమా, సీతా మహాలక్ష్మి, మున్ని, శాంతి తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పట్టణ కమిటీ ఎన్నిక



అమలాపురం : జనసేన పార్టీ కమిటీ నియామకంలో అన్ని సమాజిక వర్గాల వారికి ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందని అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి శెట్టిబత్తుల రాజబాబు తెలిపారు. అమలాపురం జనసేన పార్టీ పట్టణ అధ్యక్షునిగా పిండి వెంకటసత్యసాయిబాబా, ఉపాధ్యక్షులుగా మోగంటి ఫణి ప్రకాష్, ముత్యాల మణి, ప్రధానకార్యదర్శిగా మహ్మద్ మహబూబ్ షరీఫ్, ప్రచార కార్యదర్శిగా కల్వకొలను ఉమ, కార్యనిర్వాహక కార్యదర్శులుగా గండి మణికంఠస్వామి, కారెం వెంకటేశ్వరరావు, తుట్టా జీవన్, అధికార ప్రతినిధిగా నీతిపూడి ధనలక్ష్మి నితిపూడి ధనలక్ష్మి, కార్యదర్శులుగా గుమ్మళ అచ్యుతరావు, గొర్తి పవన్, కోశాధికారిగా దూడల ఫణితో పాటు మరో 24 మందిని కమిటీ సభ్యులుగా -ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతీ ఒక్కరూ అంకితభావంతో పనిచేసి పార్టీ విజయానికి కృషి చేయాలని రాజబాబు కోరారు.

### సాలికమల్లవరంలో ఘనంగా గంగాదేవితల్లి జాతర

గొలుగొండ: మండలంలోని సాలికమల్లవరం గ్రామంలో గంగాదేవి తల్లి జాతరను మంగళవారం రాత్రి గ్రామస్థులు అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో 29 టీములు హాజరు కాగా నాతవరం టీమ్‌కు మొదటి బహుమతి రూ.10వేలు నగదును నర్సీపట్నం రూరల్ సిఐ కె.అప్పలనాయుడు, గొలుగొండ ఎస్సై నారాయణరావు, కోఆపరేటివ్ మాజీ అధ్యక్షులు కొల్లాన కొండలరావు, గ్రామ మాజీ ఉపసర్పంచ్ పివిఎస్.మల్లేశ్వరరావు, గంగాదేవి యూత్ సభ్యుల చేతుల మీదుగా అందజేశారు. రెండవ బహుమతి గొలుగొండ మండలం విప్పలపాలెం గ్రామానికి చెందిన టీమ్ అందజేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ గ్రామాల్లో పండుగల సందర్భంగా ఇటువంటి పోటీలు నిర్వహించడం ఎంతో హర్షణీయమన్నారు. జాతరలో కోడిపందాలు, పేకాటలే కాకుండా కబడ్డీ, వాలీబాల్ పోటీలు నిర్వహించడం మంచి విషయమన్నారు. అనంతరం గ్రామంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

### ఉత్తరవాహిని ఘాట్‌ను పరిశీలించిన ఎమ్మెల్యే గణేష్

నర్సీపట్నం: ఈ నెల 21న మహాశివరాత్రి సందర్భంగా నర్సీపట్నం మున్సిపాలిటీలోని బలిఘట్టం ఉత్తరవాహిని ఘాట్లను బుధవారం సాయంత్రం నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్‌గణేష్ పరిశీలించారు. ఇక్కడి ఏర్పాట్లను కమిషనర్ టి.కృష్ణవేణిని అడిగి తెలుసుకున్నారు. ఇక్కడకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ చింతకాయల సన్యాసిపాత్రుడు, మాజీ కౌన్సిలర్ మీసాల బాబులు, వైసిపి నాయకులు కర్రి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆదరణ పరికరాలు పంపిణీ

గొలుగొండ: మండలంలో ఆదరణ పథకంలో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు బుధవారం కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. ఎల్లవరం గ్రామానికి చెందిన పలువురు మహిళలు కుట్టు మిషన్‌కు లబ్ధిదారులు దరఖాస్తు చేసుకోగా మండల పరిషత్ పరిపాలన అధికారి రామచంద్ర నాయుడు కుట్టు మిషన్లు అందించారు. గతంలో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు డిడిలు కట్టిన వారు మండల పరిషత్ కార్యాలయం వద్ద కలవాలని ఆయన పిలుపునిచ్చారు

## జోన్-5 గాజువాక టౌన్ ప్లానింగ్ విభాగంలో రెండోరోజు కొనసాగుతున్న ఏసీబీ దాడులు

### -వేటుకు రంగం సిద్ధం
### -అధికారుల గుండెల్లో గుబులు



గాజువాక: గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పోరేషన్ జోన్-5 గాజువాక కార్యాలయంలో మంగళవారం మొదలైన ఏసీబీ దాడులు రెండోరోజు బుధవారం కూడా కొనసాగాయి. డీఎస్పి షఖీలాబాను పర్యవేక్షణలో సి.ఐ. లక్ష్మణమూర్తి ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఈ దాడులలో జోన్-కార్యాల యంలో టౌన్ ప్లానింగ్ విభాగంలో ప్రతీ ఫైల్‌ను క్షుణ్ణంగా పరిశీలించారు. అధికారులు చేసిన అక్రమాలు, అవినీతిని గుర్తించిన ఏసీబీ అధికా రులు బుధవారం పలు వార్డులలో ఎటువంటి ప్లాన్ లేకుండా, ప్రభుత్వానికి కట్టవలసిన రుసుమును ఎగ్గొట్టే అక్రమనిర్మాణాలను పరిశీలించారు. 61, 65, 52 వార్డులలో అక్రమనిర్మాణాలను గుర్తించిన ఏసీబీ అధికారులు భవన యాజమానుల నుంచి కీలక సమాచారాన్ని సేకరించినట్లు తెలుస్తుంది. గతంలో టౌన్‌ప్లానింగ్ కార్యాలయంలో మాత్రమే ఏసీబీ దాడులు నిర్వహించిన ఏసీబీ ఇప్పుడు క్షేత్రస్థాయిలో వార్డులలో అక్రమనిర్మాణాలను పరిశీలించారు. ఎటువంటి ప్లాన్ లేకుండా నిర్మాణాలు చేపట్టిన భవనాలను, ఒక ఫ్లోర్‌కి ప్లాన్ తీసుకొని అధనపు నిర్మాణాలు చేపట్టినవి గుర్తించారు. ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతూ ఈ అక్రమాలకు పాల్పడుతున్న సిబ్బంది దందా వెనుక ఎవరెవరున్నారో పూర్తి సమాచారం సేకరిస్తున్నట్లు తెలుస్తుంది. అక్రమాలను గుర్తించిన ఏసీబీ అధికారులు మరి కొన్ని రోజులు దాడులు నిర్వహించే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది. మిగిలిన వార్డులలో జరిగే అక్రమాలను కూడా పరిశీలిస్తారని సమాచారం. దీనిపై అధికారులు తెలిపిన వివరాలు ప్రకారం.. త్వరలోనే మొత్తం అక్రమనిర్మాణాలపై టౌన్ ప్లానింగ్ విభాగం చేసిన అవినీతిపై ప్రభుత్వానికి నివేదిక అందజేస్తామని చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతామని తెలిపారు. ఈ దాడులపై పూర్తి వివరాలను మిడియాకు తెలియ జేస్తామని తెలిపారు. అయితే ఇదీఇలా వుంటే రెండురోజులుగా ఏసీబీ అధికారుల చేస్తున్న సోదాలతో టౌన్ ప్లానింగ్ విభాగంసిబ్బంది గుండెల్లో రైలు పరిగెడుతున్నాయి. ఎవరిపై ఏ క్షణాణ వేటు పడుతుందోనని ఆందోళనలో టౌన్‌ప్లానింగ్ సిబ్బంది తలలు పట్టుకుంటున్నారు. ఇంతవరకు గుట్టు చప్పుడు కాకుండా వ్యవహారాన్ని కొనసాగించిన టౌన్‌ప్లానింగ్ సిబ్బంది వ్యవహారం ఏసీబీ దృష్టికి చేరడంతో టౌన్‌ప్లానింగ్ సిబ్బంది పాపం పండినట్లైయింది. రాష్ట్రంలో అనేక చోట్ల ఏకకాలంలో ఎన్నడూ లేని విధంగా ఏసీబీ దాడులు నిర్వహించడంపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్న యజమానుపై, అలాగే భారీగా వసూలుకు పాల్పడిన టౌన్‌ప్లానింగ్ సిబ్బందిపై తగిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఏసీబీ అధికారులను పలువురు కోరుతున్నారు.

## జెఎన్‌టియులో టెట్రాసాఫ్ట్ డిజిటల్ ఎక్సలెన్స్ ప్రొగ్రాం ప్రారంభం



కాకినాడ: జెఎన్‌టియుకె ప్రాంగణంలో బుధవారం ఉదయం 11గంటలకు గౌరవనీయులైన ఉపకులపతి ప్రొ.ఎం.రామలింగ రాజు మరియు జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ శ్రీ అద్నన్ నయీం అస్మి, ఐపిఎస్ ఇంక్యుబేషన్ సెంటర్ (అంకురార్పణ కేంద్రం)లోని టెట్రాసాఫ్ట్ డిజిటల్ ఎక్సలెన్స్ ప్రోగ్రాంను ప్రారంభించారు. ఈ నేపథ్యంలో ఉపకులపతి ప్రొ.ఎం.రామలింగరాజు మాట్లాడుతూ విశ్వవిద్యాలయం పరిశ్రమలతో అనుసంధానం కావడం వలన విద్యార్థులకు సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించవచ్చునని, దానికి అనుగుణంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయన్నారు. ఇంక్యుబేషన్ సెంటర్‌ను నెలకొల్పి జెఎన్‌టియుకె విశ్వవిద్యాలయం పరిశ్రమలతో అనుసంధానమై ఆవిష్కరణలను ప్రోత్సహిస్తుందని తెలిపారు. అంతేగాక ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నెలకొల్పిన నైపుణ్యాభివృద్ధి కేంద్రాలను కూడా దీంతో అనుసంధానిస్తూ విద్యార్థులకు సాంకేతికతపై పట్టు సాధించేలా తర్ఫీదునిస్తున్నామన్నారు. ప్రత్యేక అతిథిగా విచ్చేసిన జిల్లా ఎస్పీ శ్రీ అద్నన్ నయీం అస్మికు ఇంక్యుబేషన్ సెంటర్ డైరెక్టర్ ప్రొ.జెవిఆర్.మూర్తి క్రైం అనలిటిక్స్ మరియు ఆన్‌లైన్ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్‌పై అవగాహన కల్పించగా ఎస్పీ శ్రీ అద్నన్ నయీం అస్మి జెఎన్‌టియుకె వారు ఇంకా నూతన ఆవిష్కరణలపై దృష్టిసారించి తూర్పుగోదావరి జిల్లా పోలీసు విభాగానికి సాంకేతిక సహకారం అందించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ (ఆపరేషన్స్) శ్రీ కె.అరీఫ్ హఫీజ్, ఐపిఎస్, టెట్రాసాఫ్ట్ సిటిఓ శ్రీ సూర్య తమ్మిరాజు, ఓఎస్‌డి ప్రొ.వి.రవీంద్రనాథ్, ఆర్&డి డైరెక్టర్ ప్రొ.ఏ.గోపాలకృష్ణ, డిఇ ప్రొ.ఎల్.సుమలత, కాకినాడ స్మార్ట్ సిటీ సిటిఓ శ్రీ శశాంక్, శ్రీ ఎస్.చంద్రశేఖర్, పోలీసు అధికారులు, అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ స్టేషన్లు, ఓటరు జాబితా అనధికారికంగా చేశారు

### అయ్యన్న యువసేన అధ్యక్షులు చింతకాయల విజయ్

నర్సీపట్నం: మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి పోలింగ్‌స్టేషన్లు, ఓటరు జాబితాలు అనధికారంగా తీసుకున్న నిర్ణయాలను ఖండిస్తూ బుధవారం అయ్యన్న యువసేన అధ్యక్షులు చింతకాయల విజయ్ నర్సీపట్నం మున్సిపల్ కమిషనర్ టి.కృష్ణవేణికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా విజయ్ మాట్లాడుతూ నర్సీపట్నం మున్సిపాలిటీలో గల ఓటర్లను 28 వార్డులుగా అధికారికంగా బోర్డర్లతో, మ్యాపులతో మున్సిపల్ కమిషనర్, టిపిఒ నిర్ధారించడం జరిగిందన్నారు. ఈ 28 వార్డులలో ఒక వార్డు బోర్డర్‌లో ఉండాల్సిన ఓటర్లు మరో వార్డులోకి గల్లంతయ్యాయన్నారు.

వార్డుల వారీగా పోలింగ్ బూత్‌లకు సంబంధించి డ్రాఫ్ట్ ఈ నెల 5న విడుదల చేసినట్టు, వీటిపై అభ్యంతరాలు ఏమైనా ఉంటే ఈ నెల 6న సాయంత్రం 5 గంటల లోపు తెలియజేయాలని పత్రికల ద్వారా తెలియజేశారు తప్ప ఏ ప్రభుత్వ కార్యాలయాలలో, పోలింగ్‌స్టేషన్ల యొక్క డ్రాఫ్టులు ఓటర్లకు గాని రాజకీయ పార్టీలకు గాని అందుబాటులో ఉంచలేదన్నారు. ఈ పోలింగ్ స్టేషన్లపై అన్ని రాజకీయ పార్టీలతో ఈ నెల 7నఉదయం 11 గంటలకు ఉందని, తెలుగుదేశం పార్టీ అయిన మాకు ఈ నెల 6న రాత్రి 10 గంటలకు సమాచారం ఇచ్చారన్నారు. 28 వార్డులకు గాను 56 పోలింగ్ బూత్‌లుగా వాటి ప్రదేశాలు గుర్తించి ఒక లిస్ట్‌ను మాకు (తెలుగుదేశం పార్టీ) ఈ నెల 7న ఉదయం 11 గంటలకు సమావేశం అని సమాచారం ఇచ్చి లిస్టు అదే రోజు ఉదయం 10.45 గంటలకు ఇచ్చారని తెలిపారు. తర్వాత సమావేశంనకు అన్ని రాజకీయ పార్టీ నాయకులు తమరు ఇచ్చిన సమయం 11 గంటలకు హాజరు కాగా, అధికారులు ఎవ్వరూ సమయానికి రాకపోవడమే కాకుండా, ఎన్నికలకు సంబంధించిన అధికారులు పాల్గనకపోవడం ఏంటని విజయ్ ప్రశ్నించారు. 9వ వార్డులో నివాసం ఉంటూ గత ఎలెక్షన్‌లో పోటి చేసి కౌన్సిలర్‌గా గెలిపొందిన రుత్తల కృష్ణ ఓటు కూడా 7వ వార్డులో ప్రత్యక్షమైందన్నారు. ఎన్నో దశాబ్దాలుగా 7వ వార్డులో ఎస్‌ఎస్‌ఆర్ విద్యాలయంలో ఉంటున్న పోలింగ్ బూత్‌ను, ఎవరో అనామకుడి వినతిపత్రం మేరకు అది కూడా ఇచ్చిన గడువు పూర్తి అయిపోయిన తరువాత ఇచ్చారని, దాన్ని అడ్డం పెట్టుకుని పోలింగ్ బూత్‌లను మార్చాలని చూస్తున్నారని చెప్పారు. పైగా ఆ వినతిపత్రాన్ని చూపించమంటే చూపించలేకపోయారని అన్నారు. ఇలాంటి ప్రజాస్వామ్య వ్యవస్థలో నర్సీపట్నం నియోజకవర్గంలో ఎప్పుడు కూడా ఇటువంటి పరిణామాలు చోటుచేసుకోలేదని, కావున ఎలెక్షన్‌లో ఎటువంటి అవతకతలు లేకుండా పూర్వం జరిగినట్లు నిర్వహించాలని కోరామన్నారు.

దీనపై కోర్టుకు వెళతామని చెప్పారు. అదే విధంగా మున్సిపాలిటీ పరిధిలో నిలిపివేసిన 540 మందిలో అర్హులందరికి వెంటనే పింఛన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. 90 శాతం అంగవైకల్యం కలిగిన వారికి కూడా పింఛన్లు రద్దు చేశారన్నారు. ఎటువంటి ఆధారం లేని వృద్ధులకు కూడా పెన్షన్లు తీసేశారని అన్నారు.. తొలగించిన పింఛన్లు ఇవ్వాలని, పోలింగ్ బూత్‌ల ఏర్పాటులో అక్రమాలను సరి చేయాలని, లేదంటే ఉద్యమాన్ని ఉదృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ కార్యదర్శి గవిరెడ్డి వెంకటరమణ, మాజీ కౌన్సిలర్లు రుత్తల కృష్ణ, నాయుడు, పైల గోవింద్, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## రేపు ఒన్ కన్వెన్షన్ సెంటర్ నందుసుషుమ్న క్రియా యోగ ఉచిత ధ్యాన శిక్షణ కార్యక్రమం




అన్నవరం: తూ.గో.జిల్లా అన్నవరం స్థానిక బైపాస్ రోడ్డు నందు గల ఒన్ కన్వెన్షన్ సెంటర్ నందు విశ్వ గురువులు శ్రీ శ్రీ శ్రీ ఆత్మానందమయి అమ్మగారి ద్వారా స్థాపించబడిన దివ్య బాబాజీ సుషుమ్న క్రియా యోగ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రేపు అత్యంత ఘనంగా శివరాత్రి ఉత్సవాన్ని ఏర్పాటు చేస్తున్నారు.మహాదేవుడైన శివుడి ద్వారా భారత భూమిపై ఆవిర్భవించిన మహత్తర యోగాన్ని ప్రపంచ వ్యాప్తం చేస్తున్నారు. ఆత్మానందమయి అమ్మగారు భారత దేశపు అత్యంత అమూల్యమైన సంపద యోగ విద్య అని చెబుతుంటారు. ఆత్మానందమయి అమ్మగారు మానవాళి అంతటికి పరిపూర్ణ ఆరోగ్యాన్ని అందించటం తమ గమ్యంగా ప్రపంచ వ్యాప్తంగా ఫౌండేషన్ ద్వారా ఉచిత ధ్యాన శిక్షణా తరగతులు,దీక్షా కార్యక్రమాల్ని ఏర్పాటు చేస్తున్నారు.శ్రీశ్రీశ్రీ ఆత్మానందమయి అమ్మగారు ఇటీవల అమెరికాలో గత ఏడాది ఆస్ట్రేలియాలో పలు దీక్షా కార్యక్రమాల్ని నిర్వహించారు.ఈ సందర్భంగా అమ్మగారు శివరాత్రి రోజున ధ్యానం చేసి,శివ తాదాత్మ్యతలో ఉండటం ద్వారా అద్భుతమైన శక్తిని పొందవచ్చని చెప్పారు.అలాగే నిజమైన జాగరణ అంటే ధ్యానమేనని వివరించారు.అధికంగా సెల్ఫోన్లు,ఇతర ఎలక్ట్రిక్ గాడ్జెట్ల వినియోగం ద్వారా మెదడు పనితనం సన్నగిల్లుతోందని,కేవలం ధ్యానం వల్ల మాత్రమే మేధస్సు,చురుకుతనం వంటి ఎన్నో లాభాలు కలుగుతాయని కూడా వివరించారు.ఈ సందర్భంగా కృత్రిమమైన జీవనశైలికి వాటికి దూరంగా నవ్యమైన అనుభూతిని పొందటానికి అన్నవరంలో శివరాత్రి ఉత్సవానికి రావాలని పిలుపునిస్తున్నారు.దివ్య బాబాజీ సుషుమ్న క్రియా యోగ ఫౌండేషన్ కార్యదర్శి శ్రీమతి ప్రశాంతి గారు యాంత్రికమైపోయిన ఈ నాటి మనుషుల జీవితాలను చక్కబెట్టటానికి మహాగురువులు అందించిన యోగ విద్యయే సుషుమ్న క్రియా యోగమని,ఎవ్వరైనా కార్యక్రమానికి రావచ్చని కోరుచున్నారు.ఈ కార్యక్రమంలో వి.అంజిని కుమార్,పి.శ్రీనివాసు రాజు,డి.శ్రీపతి తదితరులు తదితరులు పాల్గొన్నారు.

## ఆదిత్య డిగ్రీ కళాశాలలో ప్రోవెస్-2ఎ20 పోస్టల్ ఆవిష్కరణ




కాకినాడ: ఆదిత్య డిగ్రీ కళాశాలలో బి.సి.ఎ (బ్యాచిలర్ ఆఫ్ కంప్యూటర్ అప్లికేషన్) విభాగం ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ప్రోవెస్-2కె20 4వ రాష్ట్రస్థాయి టెక్నికల్ ఫెస్ట్ సంబందించిన ఈవెంట్ పోస్టర్ ఆవిష్కరణ ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల అకాడమిక్ డైరెక్టర్ డా॥ బి.ఇ.వి.యల్. నాయుడు చేతుల మీదుగా జరిగినది. ఈ సందర్భంగా నాయుడుగారు మాట్లాడుతూ ఆదిత్య బి.సి.ఎ కోర్సుకు ఒక ప్రత్యేక గుర్తింపు ఉందని, ఆదిత్య డిగ్రీ కళాశాలలో విద్యార్థులను సాఫ్ట్‌వేర్ ఉద్యోగులుగా తీర్చిదిద్దే విధంగా ఈ బి.సి.ఎ కోర్సును నిర్వహిస్తూన్నమని, విద్యార్థిని విద్యార్థులు నిభిక్రుతమైన ప్రజ్ఞ పాటావాలను వెలికి తీయటానికి ఇటువంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయని తదుపరి కంప్యూటర్ సైన్స్ ఈవెంట్ ను ఈ నెల 25-02-2020 తేదిన యన్. ఎఫ్. సి. యల్ రోడ్ గల జీ. కన్వెన్షన్ హల్ కాకినాథలో నిర్వహిస్తామని తెలియజేశారు. గత సంవత్సరంలో ఈ ఈవెంట్స్‌లో సుమారు రాష్ట్రస్థాయిలో 25 కళాశాలల నుండి 600 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారని, ఈ సంవత్సరం ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణలలో గల అన్ని కంప్యూటర్ కళాశాలల నుండి విద్యార్థులు పాల్గొంటారని తెలియజేశారు. అనంతరం ఆదిత్య స్కూల్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ ప్రిన్సిపాల్ శ్రీమతి డి.బ్యూలా మాట్లాడుతూ కంప్యూటర్స్ విభాగంలో నేటి పోటీ ప్రపంచంలో ఆధునిక పరిజ్ఞానంలో వస్తున్న మార్పులు, కొత్త కోర్సుల పట్ల విద్యార్థులు నైపూణ్యం పెంపొందించడమే కాకుండా వారిలో యున్న సామర్థ్యాలను వెలికి తీసేందుకు ఈ ఈవెంట్‌ను నిర్వహిస్తున్నామని తెలియజేశారు. అనంతరం కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శ్రీమతి జి.సత్య మాట్లాడుతూ విద్యార్థులు టెక్నాలజీపై పట్టు సాధించి విజేతలుగా ఎదగాలని, ఈ తరం కంప్యూటర్ సైన్స్ విద్యార్థులదేనని ఇటువంటి కంపూటర్ ఈవెంట్స్ విద్యార్థులకు ఎంతో ఉపయోగకరమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కంప్యూటర్ సైన్స్ అధ్యాపక బృందం మరియు బి.సి.ఎ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ఈ ఈవెంట్‌లో పేపర్ ప్రెజెంటేషన్, స్పాట్‌చార్ట్, ఐడియతన్, కోడింగ్, టెక్ క్విజ్, పోటీలు నిర్వహిస్తామని, ప్రతిభ కనపరిచిన విద్యార్థిని విద్యార్థులకు ప్రతేక నగదు బహుమతులు ప్రశంశా పత్రాలు ఉంటాయని ప్రిన్సిపాల్ తెలియజేశారు.

## అక్నోలో ఆవిష్కార్ 2కె 20 టెక్నికల్ ఫెస్ట్ ప్రారంభోత్సవం

### జ్యోతి ప్రజ్వల చేసిన ఉపకులపతి



కాకినాడ రూరల్: ఆదికవి నన్నయ ఎంఎస్‌ఎన్ యూనివర్సిటీ క్యాంపస్‌లోబుధవారం ఉదయం డిపార్ట్మెంట్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ ఆధ్వర్యంలో ఆవిష్కార్ 2 కే 20 టెక్నికల్ ఫెస్ట్ ప్రారంభోత్సవం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నన్నయ యూనివర్సిటీ ఉపకులపతి జగన్నాధరావు ,వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సీనియర్ మహిళా నాయకురాలు జక్కంపూడి విజయలక్ష్మి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాంకేతిక రంగంలో రోజురోజుకూ మారుతున్న టెక్నాలజీ అందుబాటులోకి తీసుకుని సాంకేతికతపై విద్యార్థులు ముందుండాలని తెలిపారు.అనంతరం ఆవిష్కార్ 2 కే 20 పోస్టర్ ఆవిష్కరణ జరిగింది.అనంతరం వైస్ ఛాన్సలర్ మొక్క జగన్నాథ రావు, జక్కంపూడి విజయలక్ష్మిని క్యాంపస్ ప్రత్యేక అధికారిని ఆచార్య ప్రశాంతి శ్రీ, దుశ్శాలువతో ఘనంగా సత్కరించి జ్ఞాపికలు అందజేశారు.ఈ కార్యక్రమంలో రిజిస్టర్ రంగారావు, బెస్ట్ కన్వీనర్ బి.ఎ.స్వామి, యూనివర్సిటీ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతీ ఒక్కరికీ ప్రభుత్వ ఫలాలు

**ప్రతిపక్షం కల్లబొల్లి మాటలు నమ్మవద్దు ● వార్డులో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం**

**వి.ఎం.అర్.డి. ఎ.చైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాస్**



పూర్ణా మార్కెట్ : బుధవారం వార్డులో సీసీ రోడ్స్, డ్రెయిన్లు కొరకు (బుక్క వీది) 14లక్షల రూపాయలు, పంజా జంక్షన్ నుంచి ముఖర్జీ ఇంటి వరకు డ్రెయిన్లు కొరకు 8 లక్షల రూపాయలు, టౌన్ హాల్ రోడ్‌లో 14.90 వేల రూపాయలతో సీసీ. డెయిన్లు నిర్మాణం కొరకు, మొత్తం 36 లక్షల 90 వేల రూపాయలతో భూమి పూజ జి.వి. ఎం. సి.అధికారులు వార్డు వైఎస్ఆర్సీపీ నాయకులతో చేయించారు,

ఈ సంధ్భంగా ద్రోణంరాజు శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి పక్ష నాయకులు చేస్తున్న కల్లి బొల్లి మాటలు విని మోసపోవద్దని అర్హులైన ప్రతి పేదవాడికి రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న పథకాలు అందుతాయన్నారు. ఎవ్వరూ అధైర్యపడవద్దని ఈ మధ్య తొలగించిన పించన్లు మరల సర్వేలు జరుగు చున్నవి అని అర్హులైన ప్రతి ఒక్కరికి అందు తాయని వార్డు ప్రజలకు తెలియ జేశారు, ఈ కార్యక్రమంలో జి.వి.ఎం.సి. ఇ.ఇ. గణేష్ ఎ.ఇ.లు కిరణ్, సత్యనారాయణ, వర్క్ ఇన్స్పెక్టర్ మరియు వార్డు మాజీ కార్పొరేటర్ బొదలపాటి ఉమామహేశ్వర రావు వార్డ్ అధ్యక్షుడు సంట్బాభత్తుల సన్యాసిరావు, రోమోజు పెదబాబు, జర్రిపోతుల ప్రసాద్, వార్డు మహిళా అధ్యక్షురాలు సారిపిల్లి అరుణ. 24వ వార్డు మహిళా అధ్యక్షురాలు బెహరా వెంకట రత్నం, వార్డు వైఎస్సార్సీపీ. కార్యకర్తలు పాల్గొన్నారు,

# అంతర్ కళాశాలల ఛాంపియన్‌షిప్ గీతం విశాఖ కైవశం



సాగర్‌నగర్ : గీతం స్పోర్ట్స్ బోర్డు ఆధ్వర్యంలో గత మూడు రోజులుగా జరుగుతున్న అంతర్ కళాశాలల క్రీడా పోటీలు బుదవారం ముగిశాయి. గీతం విశాఖ, హైదరాబాద్, బెంగళూరు ప్రాంగణాల నుంచి హజరైన విద్యార్ధులు ఛాంపియన్ షిప్ కోసం పోటీ పడగా పురుషుల క్రికెట్, టేబుల్ టెన్నిస్, హ్యాండ్ బాల్, చెస్ పోటీలతో పాటు పురుషుల, మహిళల విభాగంలో బ్యాడ్మింటన్, బాస్కెట్ బాల్, వాలీబాల్ పోటీలలో ప్రధమస్థానంలో నిలిచిన గీతం విశాఖజట్ల ఓవరాల్ ఛాంపియన్ షిప్‌ను కైవశం చేసుకున్నాయి. పురుషుల ఫుట్‌బాల్, కబడ్డి పోటీలలో, మహిళల త్రోబాల్ పోటీలో గీతం జట్లు రన్నరప్‌గా ద్వితయ స్థానంలో నిలిచాయి.


అథ్లెటిక్ పోటీలో 100 మీటర్లు, 200 మీటర్లు,400 మీటర్లు పరుగు పోటీతో పాటు లాంగ్ జంప్, ట్రిపుల్ జంప్‌లో మొత్తం 5 బంగారు పతకాలు సాధించిన బెంగళూరు ప్రాంగణం మెకానికల్ ఇంజనీరింగ్ విద్యార్ధి ఎమ్. మోహన్ మంజునాద్ వ్యక్తిగత ఛాంపియన్ షిప్‌ను (పురుషుల విభాగంలో) సాధించాడు.

మహిళల విభాగంలో 100 మీటర్లు, 200 మీటర్లు, 800 మీటర్లు పరుగు పోటీలో 3 స్వర్ణ పతకాలు సాధించిన విశాఖ ప్రాంగణం కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విద్యార్ధిని జి.రిషిత వ్యక్తిగత ఛాంపియన్ షిప్‌ను సాధించింది.

బుదవారం సాయింత్రం జరిగిన బహుమతి ప్రధానోత్సవ సభకు వైస్‌ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శింరామకృష్ణ, ముఖ్య అతిధిగా హజరై విజేతలకు ట్రోఫీలను, పతకాలను అందజేశారు. క్రీడాకారులను ప్రో-వైస్ ఛాన్సలర్ ఎన్.శివప్రసాద్, గీతం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె.వి.జి.డి.బాలాజీ, ప్రిన్సిపాల్స్ ప్రొఫెసర్ ఎమ్.శరత్ చంద్రబాబు, ప్రొఫెసర్ ఎస్.గణపతి, గీతం స్పొర్ట్సు బోర్డు కార్యదర్శి డాక్టర్ కె.రామకృష్ణారావు ఈ సందర్భంగా అభినందించారు.

# మెనూ ప్రకారం వంటకాలు ఉండాల్సిందే

**డిజిటల్ తరగతి గది ప్రారంభం .. మంత్రి ధర్మాన కృష్ణదాస్**




సారవకోటః స్కూలు విద్యార్థినీ విద్యార్థులకు సూచించిన మధ్యాహ్న భోజన పథకంలో మెనూ ప్రకారం ఏ రోజు ఏ వంటకాలు చేయాలో ఖచ్చితంగా అమలు చేసి తీరాలని మంత్రి ధర్మాన కృష్ణదాస్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక బద్రి ప్రాథమిక పాఠశాలను మంత్రి సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి కృష్ణదాస్ మాట్లాడుతూ పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు చదువుతో పాటు మంచి భోజనం అందించేందుకు ప్రభుత్వం అన్ని సదుపాయాలు కల్పిస్తోందని అన్నారు. అనంతరం సారవకోట మండలం బద్రి ప్రాథమిక పాఠశాలలో డిజిటల్ క్లాస్ రూమ్‌ను ప్రారంభించారు. డిజిటల్ తరగతి గది నిర్మాణానికి రూ. 2 లక్షలు అవసరం కాగా, దీనికి రూ. 50 వేలు విరాళం అందజేసిన స్థానిక యువతను అభినందించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.




*విశాఖ పశ్చిమ నియోజకవర్గం గోపాలపట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థినీ, విద్యార్థులకు 10వ తరగతి స్టడీ మెటీరియల్ పుస్తకాలను పార్టీ నాయకులు, ఉపాధ్యాయులు మరియు అధికారులతో కలిసి అందజేసిన మాజీ ఎమ్మెల్యే, విశాఖ పశ్చిమ నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్: విజయప్రసాద్ మళ్ల*


# విద్యలో నాణ్యత పాటించాలి

- **నాడు-నేడులో త్వరలో డిగ్రీ కళాశాల**
- **విద్యాశాఖ మంత్రి అదిమూలపు సురేష్**

విజయవాడ: నాడు-నేడు కార్యక్రమాన్ని వచ్చే ఏడాది నుంచి డిగ్రీ కాలేజీలలో కూడా ఏర్పాటు చేయబోతున్నట్లు విద్యాశాఖ మంత్రి అదిమూలపు సురేష్ వెల్లడించారు. ఇంటర్మీడియట్ విద్యపై మానిటరింగ్ కోసం పలు ప్రైవేటు కాలేజీ యాజమాన్యాలతో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. అందరికి విద్య చేరువలో ఉండాలన్న ఉద్దేశంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం వివిధ రకాలైన మార్పులను తీసుకువస్తుందన్నారు. కాలేజీలు వ్యాపార ధోరణిలో వెళ్లకుండా ఉండాలని యాజమాన్యాలకు సూచించారు. జూనియర్ కాలేజీలలో కోచింగ్ సెంటర్స్ నడపడానికి వీలు లేదని స్పష్టం యాజమాన్యాలకు స్పష్టం చేశారు.

నాణ్యత ప్రమాణాలు పాటించని కాలేజీలపై కచ్చితంగా ద ృష్టి పెడతామని, ఇప్పటికే పలుమార్లు హెచ్చారించామని తెలిపారు. ఇక వచ్చే ఏడాది నుంచి విద్యలో కీలక నిర్ణయాలతో ముందుకు వెళతామని మంత్రి పేర్కొన్నారు.

# ‘జగన్ నిర్ణయం - ఆ కుటుంబానికి ఊరట’



అమరావతి: కర్నూలు జిల్లాకు చెందిన సుగాలి ప్రీతి అనుమానాస్పద మృతిపై సీబీఐతో విచారణ జరిపించాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నట్లు జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నారు, ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి తీసుకున్న ఈ నిర్ణయం ఆ కుటుంబానికి ఊరట కలిగిస్తుందని ఓ ప్రకటనలో పవన్ అభిప్రాయపడ్డారు. ఈ కేసులో బాధితురాలి కుటుంబానికి న్యాయం జరగ టంలో ఆలస్యమైందన్నారు. పాఠశాలకు వెళ్లిన బాలికపై అఘాయి త్యానికి ఒడిగట్టారని ఆవేదన వ్యక్తం చేశారు.

**సైనిక సంక్షేమ నిధికి విరాళం అందజేయనున్న పవన్**

పవన్ త్వరలో దిల్లీ వెళ్లనున్నారు. సైనిక కుటుంబాల సంక్షేమ నిధిక గతంలో ప్రకటించిన రూ.కోటి విరాళాన్ని కేంద్రీయ సైనిక్ బోర్డు ఉన్నతాధికారులకు అయన అందజేయను న్నారు. విజ్ఞాన్ భవన్‌లో జరిగే 'ఇండియన్ స్టూడెంట్స్ పార్లమెంట్ సదస్సులోనూ పవన్ పాల్గొననున్నారు. ఈ సదస్సుకు కేంద్ర మంత్రి స్మృతి ఇరానీతోపాటు పలువురు అధికారులు, ప్రజా ప్రతినిధులు హాజరుకానున్నారు.

# విద్యతోపాటు నైపుణ్యాలు అందిపుచ్చుకోవాలి

**రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్య, ఐటి శాఖ మంత్రి మేకపాటి గౌతం రెడ్డి**



ఆంధ్ర విశ్వకళాపరిషత్ః విద్యతోపాటు నైపుణ్యాలను విద్యార్థులు అందిపుచ్చుకునే దిశగా విశ్వవిద్యాలయాలు కృషిచేయాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్య, ఐటి శాఖ మంత్రి మేకపాటి గౌతం రెడ్డి అన్నారు. బుధవారం మద్యాహ్నం ఆయన ఆంధ్రవిశ్వవిద్యాలయానికి విచ్చేసారు. ఈ సందర్భంగా వీసీ ఆచార్య ప్రసాద రెడ్డి తన కార్యాలయంలో మంత్రి గౌతం రెడ్డిని సత్కరించి, జ్ఞాపికను బహూకరించారు. అనంతరం పాలక మండలి సమావేశ మందిరంలో వర్సిటీ కళాశాలల ప్రిన్సిపాల్స్‌ను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. అవసరాలకు అనుగుణంగా విద్యా రంగంలో అవసరమైన మార్పులను తీసుకురావడం జరుగుతోందన్నారు. భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, దీర్ఘ కాలిక లక్ష్యాలతో పనిచేయడం జరుగుతోందన్నారు. రాష్ట్రంలోని యువశక్తిని నైపుణ్యాలతో సుసంపన్నం చేయడం లక్ష్యమన్నారు.భవిష్యత్తులో సైతం ఆంధ్రవిశ్వవిద్యాలయం సహకారం అవసరమన్నారు.

వర్సిటీ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి మాట్లాడుతూ అవంతి ఫీడ్స్ సంస్థతో ఇప్పటికే అవగాహన ఒప్పందం చేసుకోవడం జరిగిందన్నారు. ఏయూలోని ఎంఎల్ఆర్ విభాగ విద్యార్థులకు అవసరమైన తర్ఫీధును అదించడంతో పాటు, అధునాతన ల్యాబ్‌ను నిర్మించడం జరుగుతుందన్నారు. ప్రతీ సంవత్సరం వెయ్యి మంది మత్స్యకార యువతకు రెయ్యిల ప్రోసెసింగ్‌లో శిక్షణ అందించి ఉపాధిని కల్పించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని వివరించారు. అదే విధంగా హూన్ మేరిటైమ్ ఇనిస్టిట్యూట్‌తో చేసుకున్న అవగాహన ఒప్పందాన్ని మంత్రికి వివరించారు.

అనంతరం మంత్రి మేకపాటి గౌతం రెడ్డి ఏయూ ఇంజనీరింగ్ కళాశాలలోని సీమెన్స్ నైపుణ్య శిక్షణ కేంద్రాన్ని సందర్శించారు. అక్కడి పరికరాలు, విద్యార్థులకు అందిస్తున్న శిక్షణను ప్రత్యక్షంగా పరిశీలించారు. శిక్షణ పూర్తిచేసిన విద్యార్థులకు సర్టిఫికేట్లను ప్రధానం చేశారు. కార్యక్రమంలో నైపుణ్యాభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ చల్లా మధుసూధన రెడ్డి, డిసిపి రంగారెడ్డి, ఇంచార్జి రిజిస్ట్రార్ ఆచార్య కె.వెంకట రావు, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పేరి శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.



# వాహనదారులు విధిగా రహదారి నిబంధనలు పాటించాలి

**-సేవ మార్గంలో రాకపోకలు సాగిస్తున్న ఆటోలు వేగ నియంత్రణ పాటించాలి - ద్విచక్ర వాహనదారులు సహా వెనుక కూర్చున్న వారూ హెల్మెట్ ధరించాలి .....**

**- విజిబుల్ పోలీసింగ్ కార్యక్రమంలో ఏసిపి లు జి.స్వరూపా రాణి, ఎం.ఆర్.కే . రాజు**



కంచరపాలెం : నిత్యం రహదారులపై రాకపోకలు సాగిస్తున్న వాహన దారులు విదిగా రహదారి నిబందనలు పాటించాలని వెస్ట్ సబ్ డివిజన్ ఏసిపి జి.స్వరూపారాణి, ట్రాఫిక్ ఏసిపి ఎం .ఆర్ .కే రాజు విజ్ఞ్యప్తి చేసారు. ఈమేరకు మాకోసం కాదు మీ కోసం మీ కుటుంబ సభ్యుల కోసం అనే నినాదంతో బుదవారం ఉదయం ఆర్ .అండ్.బి కూడలి , ఎన్ .ఏడీ కూడలి వద్ద లాండ్ ఆర్డర్ మరియు ట్రాఫిక్ పోలీసులు సంయుక్తంగా విజిబుల్ పోలీసింగ్ కార్యక్రమం నిర్వహించారు . కార్యక్రమంలో పాల్గున్న వెస్ట్ సబ్ డివిజన్ ఏసిపి జి.స్వరూపారాణి , ట్రాఫిక్ ఏసిపి ఎం .ఆర్ .కే రాజు పలువురు వాహన దారులకు రహదారి నిబంధనలపై అవగహన కల్పించారు . ఈసందర్బంగా వాహనదారులకు కొన్ని సూచనలను వివరిస్తు మాట్లాడారు.

ముఖ్యంగా రహదారిపై రాకపోకలు సాగిస్తున్న ద్విచక్ర వాహనదారులు వాహన నడుపుతున్న వారితో పాటుగా వెనుక కుర్చున్న వారు హెల్మెంట్ ( శిరస్త్రాణం ) ధరించాలని కోరారు. అలాగే కార్లు ఇతర వాహనాలు నడిపేవారు తప్పగా సిట్ బిల్ట్ ధరించాలన్నారు. అదేవిదంగా సేవ మార్గంలో రాకపోకలు సాగిస్తున్న ఆటో డ్రైవర్లు వేగ నియంత్రణ పాటిస్తూ పరిమితికి మించి ప్రయాణికులను అనుమతించొద్దని సూచించారు . ఆటో నడిపేటప్పుడు డ్రైవర్ తప్పగ యూనిఫామ్ దరించాలన్నారు .

కార్యక్రమంలో బాగంగా రహదారి నిబందనలు పాటిస్తున్న పలువురు వాహన దారులకు గులాబీ పూలను అందజేసారు . కార్యక్రమంలో కంచరపాలెం ట్రాఫిక్ సి.ఐ కృష్ణరావు , ఎస్ .ఐ శ్రీనివాస్ పెద్ద సంఖ్యలో సిబ్బంది పాల్గున్నారు .

# చిన్న తరహా వ్యాపారవేత్తలను ప్రోత్సాహించాలి



సాగర్ నగర్ : ఋుషికొండ వద్ద చిన్న తరహా వ్యాపారవేత్తలను ప్రోత్సాహించాలనే సదుద్దేశంతో వైసీపీ నగర అధ్యక్షుడు వంశీకృష్ణ శ్రీనివాస్ కూల్ బార్ షాప్‌ను ప్రారంభించారు. వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని రకాలుగా ప్రజలకు చేయూతనిచ్చి ప్రోత్సహించుటకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ రానున్న కాలంలో సబ్సిడీలు రూపంలో ప్రోత్సాహం అందజేస్తారని అన్నారు. కార్యక్రమంలో వార్డ్ అధ్యక్షుడు నోడగల రామ్మోహన్, ఈస్ట్ యూత్ అధ్యక్షుడు బాయిన సునీల్, యువజన నాయకులు ధూళి రఘు, నిర్వహకులు కిషోర్ పాల్గొన్నారు.

VIJAYABHANU - Visakhapatnam

Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com